

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 14, జూలై 2025 16 పేజీలు


## సిరిసిల్ల టెన్త్ విద్యార్థులకు రేపటి నుంచి సైకిళ్ల పంపిణీ



2వ పేజీలో..

మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్..

టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందజేయనున్న కేంద్ర మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరు



# చినుకు రాల్తలేదు

**ఆకాశం వైపు ఆశగా అన్నదాత ఎదురుచూపు**

**జూలై సగం పూర్తయినా కురవని భారీ వర్షాలు**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త నిత్యం సాయంత్రం కాగానే మేఘాలకు కమ్ముకొని భారీ వర్షం కురుస్తుంది అన్నట్టుగా ఉంటుంది కానీ వర్షం మాత్రం కురవడం లేదు. జూలై దాదాపు సగం పూర్తయింది ఈ నెల మొదటి వారంలోనే నైరుతి రుతుపవనాలు తాకాల్సి ఉండగా, రెండో వారం నుంచి తొలకరి వర్షాలు కురుస్తుంటాయి. అయినా ఇప్పటివరకు వాన జాడ కానరావడం లేదు.

జోరుగా వర్షాలు కురవాల్సిన సమయంలో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల చేరువలో నమోద అవుతూ ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం నుంచి భానుడు ఉగ్రరూపం దాల్చుతుండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు.

2లో..



# సీఐ బెదిరింపులకు ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య

### సెటిల్మెంట్ కేంద్రంగా మహిళ పోలీస్ స్టేషన్



5వ పేజీలో..

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: మహిళల రక్షణ కోసం ఏర్పాటుచేసిన మహిళా పోలీస్ స్టేషన్లు సెటిల్మెంట్లకు అడ్డాలుగా మారాయి. లూప్ లైన్ పోస్టింగ్ గా భావించి మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా వచ్చే అధికారులు ల్యాండ్ ఆర్డర్ పోస్టింగ్ల కంటే ఎక్కువగానే సంపాదిస్తున్నట్లు ఎప్పటినుంచో విమర్శలు వినిపిస్తున్నాయి. న్యాయవ్యవస్థలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని తమ రక్షణ కోసం ఫిర్యాదు చేస్తున్న మహిళలను కాపాడాల్సిన పోలీసులు కౌన్సిలింగ్ లు కేసుల పేరిట నిందితులను పిలిపించి బెదిరింపులకు గురిచేసి అందిన కాడికి దండుకుంటున్నారు. తాజాగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బెదిరింపులకు భయపడి ఓ ప్రభుత్వ ఉద్యోగి సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య ప్రయత్నం చేసి మృతి చెందడం జిల్లాలో కలకలం రేపింది. కౌన్సిలింగ్లో నిర్వహించి కాపురాలను చక్కదిద్దాల్సిన పోలీసులు కాటికి పంపుతున్న వైనంపై వార్త ప్రత్యేక కథనం...

## సీఎంఆర్ ధాన్యాన్ని అమ్ముకుంటున్న మిల్లర్లు

అన్నీ తెలిసిన పట్టించుకోని డిఎస్ఓ

అధికారులు ప్రభుత్వానికి లక్షల కోట్లల్లో ఎగవేత

బ్లాక్లిస్టులో వారికి మళ్లీ సీఎంఆర్ ధాన్యాన్ని కేటాయింపు

పెద్దపెల్లి జిల్లాలో సగానికి పైగా మిల్లుల సంగతి అంతే...

బ్లాక్లిస్టుల మిల్లులకు ధాన్యం కేటాయింపు వెనక

మతలభేమిటి .. మామూళ్ల మత్తులో జిల్లా అధికారులు



2వ పేజీలో..

# సిరిసిల్ల టెన్త్ విద్యార్థులకు రేపటి నుంచి సైకిళ్ల పంపిణీ

## మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందజేయనున్న కేంద్ర మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపి ణీ చేస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందులో భాగంగా ఈ నెల 15న రేపు(మంగళవారం) సిరిసిల్ల జిల్లాలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో చేస్తున్న ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతోపాటు , జిల్లా ఎస్పీ, డీఈవోతోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిసహా పలువురు నాయకులు హాజరుకానున్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం కాదు. బండి సంజయ్ కుమార్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ సైకిళ్ల పంపిణీలో అవకతవకలకు తావు లేకుండా నేరుగా టెన్త్ విద్యార్థులకే అందాలనే లక్ష్యంతో ఆయా సైకిళ్లను సంబంధిత జిల్లాల కలెక్టర్లకు అందజేస్తున్నారు. వారి ద్వారా నేరుగా ప్రభుత్వ పాఠశాలల్లోని టెన్త్ చదివే విద్యార్థులందరికీ పంపిణీ చేస్తారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అధికారులతోపాటు బీజేపీ నాయకులు కూడా పాల్గొంటారు. ఈ నేపథ్యంలో మొత్తం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ భావించారు. అనేక మంది పేద విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి విజ...ప్తులు వస్తుండటంతో ఈ సంఖ్యను 25 వేల సైకిళ్లకు పెంచేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో 5 వేలకుపైగా సైకిళ్లను పంచాలని భావిస్తున్నారు. తొలుత జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిరాల్లో టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తారు. విద్యాశాఖ గణాంకాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుకునే విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్య 3841. వీరుగాక సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులు అదనం. తొలుత వీరికి సైకిళ్లను పంపిణీ చేస్తారు. ఆ తరువాత సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతోపాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోనూ వంద నుండి 2 వందల చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేయాలని భావిస్తున్నారు. అలాగే గ్రామ పంచాయతీల వారీగా 25 నుండి 50 వరకు సైకిళ్లను పంపిణీ చేయాలనుకుంటున్నారు. వెరసి తన



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 25 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు ప్రణాళికను రూపొందించారు. ఈ మేరకు సైకిళ్ల తయారీలో పేరుగాంచిన ప్రముఖ సంస్థకు నెల రోజుల క్రితమే ఆర్డర్ కూడా ఇచ్చారు. ఇప్పటికే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 5 వేల సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమం ఐదు రోజుల క్రితమే కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఎల్లుండి నుండి మరో 5 వేల సైకిళ్లను సిరిసిల్ల జిల్లాలో పంపిణీ చేసేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. అందులో భాగంగా మంగళవారం సిరిసిల్ల టౌన్ తోపాటు తంగళ్లపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రమే సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత జిల్లాలోని ఇతర మండలాలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని విస్తరించనున్నారు. టెన్త్ విద్యార్థులకే ఎందుకంటే ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారు.

# ఆకాశం వైపు ఆశగా అన్నదాత ఎదురుచూపు

## జూలై సగం పూర్తయినా కురవని భారీ వర్షాలు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



నిత్యం సాయంత్రం కాగానే మేఘాలకు కమ్ముకొని భారీ వర్షం కురుస్తుంది అన్నట్టుగా ఉంటుంది కానీ వర్షం మాత్రం కురవడం లేదు. జూలై దాదాపు సగం పూర్తయింది ఈ నెల మొదటి వారంలోనే నైరుతి రుతుపవనాలు తాకాల్సి ఉండగా, రెండో వారం నుంచి తొలకరి వర్షాలు కురుస్తుంటాయి. అయినా ఇప్పటివరకు వాన జాడ కానరావడం లేదు. జోరుగా వర్షాలు కురవాల్సిన సమయంలో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల చేరువలో నమోద అవుతూ ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం నుంచి భానుడు ఉగ్రరూపం దాల్చుతుండడంతో ప్రజలు ఇళ్లకే పరి మితమవుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం పడుతుందన్నట్లుగానే ఉంటు ఊరిస్తూ ఉసురుమనిపిస్తున్నాయి.ఆకాశంవైపు ఆశగా వర్షం కోసం ఎదురుచూపులు :సాధారణంగా తొలకరి వర్షాలు జూన్ మొదటి వారంలోనే ప్రారంభమవుతాయి. తొలకరి జల్లులతో రైతులు ఏరువాక పనులు మొదలు పెట్టి విత్తనాలు విత్తుకుంటారు. ఈ ఏడాది జూన్ నెలలో తుఫాను కారణంగా విస్తారంగా వర్షాలు పాడటంతో రైతులు



ముందస్తుగానే విత్తనాలు విత్తుకున్నారు.విత్తనాలు ఎత్తుకొని రైతులు వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముందుగానే వర్షాలు కురవడంతో పంటల సాగు సగం వరకు పూర్తయింది. వర్షాలు లేకున్నా చాలాచోట్ల ఇప్పటికే విత్తనాలు విత్తుకుని వరుణుడిపై భారం వేశారు. మండలంలో ఇప్పటి వరకు వర్షం జాడే లేదు వరి నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నా రైతులు వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు సైతం అడుగంటాయి. దీంతో అన్నదాత ఆకాశం వైపు ఆశగా వర్షం కొరకు ఎదురుచూస్తున్నాడు.

### జూన్ నెలలోనే వ్యవసాయ సాగు పనులు :

ఈ సంవత్సరం వర్షాలు ముందుగానే కురవడంతో జూన్ నెలలోనే రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమై ఆరుతాడి పంటలైన మొక్కజొన్న, పసుపు, సోయాబీన్, కంది, పెసర వంటి తదితర ఆరుతడి పంటలు వేశారు. జూలై నెల సగం పూర్తయిన వర్షాలు లేకపోవడంతో ఆరు తాడు పంటలకు సైతం నీరు లేకపోవడంతో పంటలు ఎండి పోయే పరిస్థితి నెలకొంది. మరోవైపు వర్షాలు లేకపోవడంతో రైతులు వరి నాట్లు వేయడానికి నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముందస్తు వర్షాలు కురవడంతో రైతులు వరి మొలక వేసుకొని నారు వేసేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో వర్షాలు లేకపోవడంతో వరుణుని కరుణ కోసం ఆకాశము వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.



# సీఎంఆర్ ధాన్యాన్ని అమ్ముకుంటున్న మిల్లర్లు

## అన్నీ తెలిసిన పట్టించుకోని డీఎస్ఓ అధికారులు ప్రభుత్వానికి లక్షల కోట్లల్లో ఎగవేత గతంలో బ్లాక్లిస్టులో వారికి మళ్లీ సీఎంఆర్ ధాన్యాన్ని కేటాయింపు పెద్దపెల్లి జిల్లాలో సగానికి పైగా మిల్లుల సంగతి అంతే... బ్లాక్లిస్టుల మిల్లులకు ధాన్యం కేటాయింపు వెనక మతలబేమిటి... మామూళ్ల మత్తులో జిల్లా అధికారులు

**సుల్తానాబాద్ ప్రభాతవార్త :**

పెద్దపెల్లి జిల్లా లోనే రైస్ మిల్లుల వ్యాపారం అధికంగా కొనసాగుతుంది. కొందరు మిల్లు యాజమాన్యాలు నిజాయితీగా వ్యాపారాన్ని చేస్తూ నష్టాలు వచ్చినప్పటికీ భరిస్తూ మరికొందరు ధనార్జన ధ్యేయంగా ఏవి పట్టించుకోకుండా ముందుకు సాగుతూ అక్రమంగా వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ సొమ్మును యదేచ్ఛగా దోచుకు తింటున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా తో పాటు సుల్తానాబాద్ లో అత్యధికంగా రైస్ మిల్లుల వ్యాపారం కొనసాగుతుంది. ప్రభుత్వం ప్రతి ఏటా ఐకెపి, సింగిల్ విండో సొసైటీ, మార్కెట్ కమిటీ ద్వారా వడ్లను కొనుగోలు చేసి ఒక్కో రైస్ మిల్ కు కొంత చొప్పున వడ్లను ఉచితంగా కేటాయిస్తున్నారు. అట్టి వడ్లను రైస్ మిల్ యాజమాన్యాలు పట్టించి తిరిగి బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించడంలో వెనకడుగు వేస్తుంది. మొన్న మండలంలోని కాట్నపల్లిలోనీ సౌభాగ్య లక్ష్మి , సాయి లక్ష్మి రైస్ మిల్ లో నుంచి సీఎంఆర్ వడ్లు 5 లారీల లో అక్రమంగా పక్కన మండలంలోని రైస్ మిల్లులకు తరలిస్తుండగా పక్క సమాచారం మేరకు విజిలెన్స్ ఓ ఎస్ డి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో డీఎస్ఓ అధికారులు దాడులు నిర్వహించి ఐదు లారీల సీఎంఆర్ వడ్లను దాదాపు 23 కోట్ల పైచిలుకు విలువచేసే వడ్లను అధికారులు అర్ధరాత్రి పట్టుకున్నారు. కొన్ని ఏళ్ల నుండి రైస్ మిల్లుల నుండి ప్రభుత్వానికి సిఎంఆర్ వడ్లు పెండింగులో ఉండి బ్లాక్ లిస్టులో పెట్టిన మిల్లులకు మళ్లీ ఈ సారీ సిఎంఆర్ ధాన్యాన్ని కేటాయించడం వెనుక మతలబు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో నుండి ఇప్పటివరకు సీఎంఆర్ ధాన్యం పెండింగ్ లో ఉన్న మిల్లులను జిల్లా డీఎస్ఓ అధికారులు తిరిగి బకాయిలను కట్టించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలుస్తుంది. తూతూ మంత్రంగా దాడులు నిర్వహిస్తూ చిన్నచిన్న కేసులు నమోదు చేయడంతో మిల్లు యాజమాన్యాలు అధికారులకు ఇచ్చే ఇనాములతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ జిల్లా డీఎస్ఓ అధికారులు తూతూ మంత్రంగా 6 ఏ కేసులు చేసి చేతులు దులుపుకుంటున్నారని సమాచారం. ఇప్పటివరకు గతంలో సీఎంఆర్ దానిని అమ్ముకున్న మిల్లుల నుండి బకాయిలను తిరిగి ప్రభుత్వానికి కట్టించిన దాఖలాలు శూన్యమే. ఇదే తరహాలో మండలంలో అనేక మిల్లులు ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం కోసమెరుపు. ఇప్పటికైనా అధికారులు గతంలో, ఇటీవల ఎగబట్టిన సీఎంఆర్ ధాన్యం మిల్లుల తో ప్రభుత్వానికి బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రజలు కోరుతున్నారు. ప్రతి మెలకు ప్రతి ఏటా సిఎంఆర్ ధాన్యాన్ని ఎంత కేటాయిస్తున్నాము తిరిగి బియ్యాన్ని అప్పగించడంలో మిల్లులు ఎంత నికార్సుగా ఉన్నారని డీఎస్ఓ అధికారుల వద్ద పూర్తి వివరాలు ఉన్నప్పటికీ తిరిగి వారి నుండి కట్టించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని దీంతో తెలుస్తుంది. సీఎంఆర్ ధాన్యాన్ని ఎగవేత మిల్లులకు డీఎస్ఓ అధికారులకు పూర్తి బాధ్యతలు ఉన్నప్పటికీ కూడా మిల్లులపై చర్యలు తీసుకోకపోవడంపై అనేక నిరక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో మండలంలోని అన్ని మిల్లులలో రికార్డులను పరిశీలించి ప్రభుత్వానికి రావలసిన బకాయిలను వసూలు చేయాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.



# మహిళా సిఐ వేధింపులు భరించలేక ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య

◆తన ఆత్మహత్యకు మహిళా సిఐ, భార్య ఇతరులు కారణమని సెల్ఫీ వీడియో

◆కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్రిక్త పరిస్థితి

◆సిఐని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ తోపాటు తన అత్తగారు వేధింపులు భరించలేకనే ఆత్మహత్య చేసుకుంటున్నానని సెల్ఫీ వీడియోలో మృతుడు కడారి శ్రావణ్ తెలిపాడు .వివరాల్లోకి వెళితే చొప్పదండి పట్టణానికి చెందిన కడారి విజయ నర్సింగ్గం దంపతుల కుమారుడు కడారి శ్రావణ్ కుమార్ కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్గా విధులను నిర్వర్తిస్తున్నాడు ఈయనకు 2021 జూన్ రెండున కరీంనగర్‌కు చెందిన బత్తులనీలిమాతో వివాహం అయ్యింది బత్తుల నీలిమ ఆర్టీసీలో కండక్టర్ గా విధులను నిర్వర్తిస్తుంది వీరికి నాలుగు సంవత్సరాల పాప ఉంది 2024 సంవత్సరంలో భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి .ఈ నేపథ్యంలో కడారిశ్రావణ్ కుమార్ భార్య నీలిమ తన పుట్టింటికి వెళ్ళిపోయింది అటు తర్వాత నీలిమ 2025 జూన్ మాసంలో కడాయి శ్రావణ్ వారి కుటుంబ సభ్యులపై వరకట్నం వేధింపుల ఫిర్యాదును కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ లో చేశారు .ఈ నేపథ్యంలో మహిళ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలత వీరిని బెదిరింపులకు గురి చేశారని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు కేసు విచారణలో భాగంగా వీరిని పిలిపించి నానా దుర్భాషలాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు చంపి పారేస్తానని బెదిరించినట్లు ఫిర్యాదు లో మృతుని తండ్రి నర్సింగం పేర్కొన్నారు వీరిపై కేసు నమోదు చేసిన సీఐ బెయిల్ తీసుకోవాలని వారిని పిలవగా కడారి శ్రావణ్ కుమార్ మళ్లీ స్టేషన్కు వెళ్తే కొడతారేమో అని భయంతో మనస్థాపం చెంది తన చావుకు కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలంక తన భార్య బత్తులనీలిమ ప్రవీణ్ కుమార్ నవీన్ కుమార్ ఎడ్ల ప్రసన్న బత్తులవినోద బత్తుల మధు కుమారులు కారణమని సెల్ఫీ వీడియో తీసి వైరల్ చేసి ఈనెల 7న గుర్తుతెలియని పురుగుల మందు తాగారు గుర్తించిన కుటుంబీకులు 108కు ఫోన్ చేసి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు అక్కడ వైద్యుల సూచన మేరకు కరీంనగర్ లోని ప్రైవేటు హాస్పిటల్లో కి తరలించారు చికిత్స పొందుతూ ఈనెల 13న ఉదయం మృతి చెందారు మృతుని కుటుంబీకులు పెద్ద ఎత్తున కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చారు మృతుని బంధువులు ఆందోళన చేస్తారేమోనని పోలీసులు ఆసుపత్రిలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి ఏ సి పిమృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చారు మృతుని తండ్రి కడారి నర్సింగ్ నుండి ఫిర్యాదును స్వీకరించారు చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి పోలీస్ అధికారిపై బత్తులనీలిమ, ప్రవీణ్ కుమార్ నవీన్ కుమార్ ఎడ్ల ప్రసన్న బత్తుల వినోద బత్తుల మధు కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## ◆సిఐని తక్షణమే సస్పెండ్ చేయాలి

దళిత సంఘాల నాయకులు కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న కడారి శ్రావణ్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన సిఐని తక్షణమే సస్పెండ్ చేసి అతనిపై వరకట్న వేధింపులను అసత్యపు కేసును పెట్టిన అతని అత్తగారి అందరిని దానిని బాధ్యులైన వారందరినీ కఠినంగా శిక్షి ంచాలని దళిత సంఘాల జిల్లా నాయకుడు, గుమ్లాపూర్ మాజీ ఎంపీటీసీ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ మ్నారాయణ మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కున మల్ల చంద్రయ్య అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షులు కడారి గంగరాజు పెద్దల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో అడ్డంకిగా వున్న అడాక్వాషి విధానాన్ని తొలగించాలి

### -టీజియు యస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయలకు పదోన్నతుల సమయంలో కెడర్ స్ట్రెత్ సాకుగా చూపి అడాక్వాషి జీవో తీసుకురా వడంతో పదో న్నతుల్లో ఎస్సీ,ఎస్టీలకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టిజియుయస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్‌లు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పదోన్నతుల్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పదోన్నతులు రావడం లేదని, రిటైర్డు ఐన పోస్టులు, ఖాళీలుగా ఏర్పడిన పోస్టులు జనరల్ కేటగిరీగా మారతాయని అటువంటి పోస్టులను రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భర్తీ చేయాల్సివున్న కూడా అడాక్వాషి జీవో సాకు చూపి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పదోన్నతులు రాకుండా చేస్తున్నారు అని, పదోన్నతుల్లో అడ్డంకిగా వున్న అడాక్వాషి జీవో విషయమై ముఖ్యమంత్రి గారు జీవో రద్దు చేయించి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## కోట శ్రీనివాసరావు మృతిపట్ల సంతాపం

*చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త*

విలక్షన నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల మండలంలోని లింగాపురం గ్రామంలో విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన అభిమానులు, గ్రామస్తులు కోట శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన సినీరంగంలో చేసిన అమోగమైన నటనతో పాటు సేవా కార్యక్రమాలు చేశాడని ఆయన కొనియాడారు. ఆయన మృతి చిత్రసీమకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చిక కుమారస్వామి, తాళ్లపెల్లి రఘు, ముదిగొండ కర్ణాకర్, నమిండ్ల అగ్ని, ఓరుగంటి రమేష్, మూగల రాజ్‌కుమార్, ఎలుగోయ రవీందర్, రాయగిరి యాకయ్య, పసునూటి పరుషరాములు, చల్లబోయిన రాజు, ఇందూరి శంకర్, నిమ్మనబోయిన రాజు, కుమార్, సారంగం, నగేష్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్డమ్ పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య విచ్చేసిన జిల్లా ఆర్ఎస్ఎస్ సహాయ కార్యనిర్వాహకులు గుండు సాయి మధుకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంస్కృతి సంప్రదాయాలు పద్ధతులు పాటిస్తూ దేశ అభివృద్ధి కోసం పాటుపడుతుందని దీనికి గాను ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ లో ధ్వజం అంటే గురువుతో సమానమని ధ్వజానికి పూజలు చేసి గురుదక్షి ణ సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్ఎస్ఎస్ ఉప మండల ప్రముఖ్ మంచాల శ్రీనివాస్, స్వయంసేవకులు కంచర్ల గంగాచారి, ఏనుగు ఆదిరెడ్డి, బొమ్మ సురేష్, కంచర్ల రామచంద్రం, చెన్నదేవేందర్, వడ్లకొండ హనుమన్లు, వడ్లకొండ బుచ్చి రాములు, అంకం జనార్ధన్, ఎర్రోజు శ్రీధర్, ఏనుగు లక్ష మ్మణ్, నిజాం రాజన్న, కొత్తూరి స్వామి, బైరి కార్తీక్, మల్లిఖార్జున్, నరేష్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గ్రామపంచాయతీ సిబ్బంది నిరక్ష్యం

### -యువకునికి తీవ్ర గాయాలు
### -కరీంనగర్ ఆసుపత్రిలో సర్జరీ
### -ఆర్థిక సాయం కోసం ఎదురుచూపులు

చందుర్తి జులై 13 ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో పూసర్ల గడ్డ కాలనీలో మంచినీటి బావి మోటార్ చెడిపోయి పది రోజులు గడుస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీ వారు పట్టించుకోక పోవడంతో కాలనీకి చెందిన యువ కులు మోటార్‌కు మరమ్మత్తులు చేపట్టాలని వేడుకోగా పంచాయతీ కార్యదర్శి ఆదేశాలతో గ్రామ కారోబార్ సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాక్టర్ ద్వారా కాలిపోయిన మోటార్‌ను బయటకి తీస్తుండగా మోటర్ తీసేందుకు సహాయం కోసం వచ్చిన ముద్ర కూల వెంకటేశం పైకి మోటార్ దూసుకు రావడంతో వెంకటేశం చేతు పూర్తిగా విరిగిపోయింది, ట్రాక్టర్ డ్రైవర్ వేగం తోనే వెంకటేశం చేతులు కోల్పోవాల్సి వచ్చిందని కాలనీ వాసులు తెలిపారు. వెంకటేశం కు గతంలో గుండె ఆపరేషన్ జరిగిందని ప్రస్తుతం చేతు కోల్పోవడంతో అస్పత్రిలో బిల్లు చెల్లించడానికి ఇబ్బందికరంగా మారిందని కుటుంబ సభ్యులు తెలిపారు.వెంకటేశం కు ప్రమాదం జరిగిన విషయాన్ని గ్రామపం చాయతీ దృష్టికి తీసుకువెళ్లగా పంచాయతీ కార్యదర్శి 10.000, కరోబార్ 45.000 చెల్లించారని గ్రామస్తులు తెలిపారు. వెంకటేశంకు కరీంనగర్ ఆసుపత్రిలో ఒక లక్ష35 వేల ఖర్చు అవుతుందని గ్రామస్తులు తెలిపారు. వెంకటేశం కుటుంబం కూలి పని చేస్తే కానీ ముందుకు సాగని పరిస్థితి ఉంది. విషయాన్ని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రమాదంలో గాయపడ్డ వెంకటేశంకు గ్రామపంచాయతీ నుండి లేదా ఉన్నతాధికారులు ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఓసిపి 3లో ఉద్యోగికి గాయాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3లో గొట్టే శ్రవణ్ అనే జనరల్ అసిస్టెంట్‌కు ఆదివారం గాయాలు అయ్యాయి. ఓసిపి 3లో మిడిల్ షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో నెంబర్ 9 డీజిల్ బోజర్ బ్రేక్‌లు ఫెయిల్ అవడంతో ట్రెర్ల కింద బండ పెట్టి లోపల ఉన్న ఎయిర్ కనెక్షన్‌ను శ్రవణ్ సరి చేస్తుండగా బోజర్ ఆకస్మాత్తుగా కదిలి అతని మీద నుంచి పోయింది. దీంతో శ్రవణ్ తలకు, ఎడమ పక్కటెముకలకు గాయాలయ్యాయి. దీంతో అతన్ని స్థానిక డిస్పెన్సరీకి తీసుకు రావడంతో చికిత్స అందించారు. కండిషనల్ సరిగా లేని వాహనాల కారణంగా ప్రమాదం జరిగినట్లు కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు.

## ప్రశాంతంగా అండర్‌మేనేజర్ పోస్టుల భర్తీ రాత పరీక్ష

*కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:*

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న అండర్ మేనేజర్ (ఈ2 గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ. పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. అండర్ మేనేజర్ (ఈ2గ్రేడ్) 33 ఖాళీలకు గాను 234 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 217 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (ఈ అండ్ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(పర్సనల్) ఆర్సి బెనెడిట్ట్ నికోలస్‌లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.

# చిన్న వయసులో చాటిన పెద్ద మనసు!!

## తోటి విద్యార్థిని కుటుంబానికి పదవ తరగతి చిన్నారుల చేయూత



*చిట్యాల రూరల్, జూలై 13, ప్రభాతవార్త:*

తండ్రిని కోల్పోయిన తోటి విద్యార్థినికి చేయూత అందిస్తూ చిన్నారులు మానవీయతను చాటారు. చిన్న వయసులోనే బాధను గమనించి, సహానుభూతిని సేవగా మలిచారు. ఈ సంఘటన చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో ఆదర్శంగా నిలిచింది. చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వడ్డేపల్లి సైదులు ఇటీవల వ్యవసాయ పనుల సమయంలో మూర్ఛ రావడంతో పొలంలోని బురదలో కూరుకుపోయి ఊపిరాడక మృతి చెందాడు. ఈ సంఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి చేరింది. మృతుడి కూతురు మహేశ్వరీ అదే గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి చదువుతోంది. తండ్రిని కోల్పోయిన మహేశ్వరీ స్థితిని గమనించిన ఆమె స్నేహితులు స్పందించారు. వారు దాచుకున్న కొద్దిపాటి డబ్బులను కలిపి 25 కేజీల బియ్యం, 15 కేజీల నూనెను కొనుగోలు చేసి ఆదివారం ఆమెకు అందించారు. తమ తోటి విద్యార్థిని కుటుంబానికి ఈ విధంగా చేయూత ఇచ్చారు. చిన్నారుల ఈ నిస్వార్థ సహాయ చర్యను గ్రామస్థులు హృదయపూర్వకంగా అభినందించారు. ఇలాంటి ఉదాత్త భావన ఉన్న పిల్లలు ఈనాటి సమాజానికి ఎంతో అవసరం అంటూ పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మిరియాల సింధు, తండ దివ్యశ్రీ, మిరియాల బిందు,వడ్డేపల్లి ఇందు, జీడిమెట్ల హరిచందన, పుష్పాక సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# వానల కోసమే కప్పకాముడు తంతు



*చిట్యాల రూరల్, జూలై 13, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో ఆదివారం ఓ ప్రత్యేకమైన సాంప్రదాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాభావం కొనసాగుతున్న నేపథ్యంలో వర్షాలు కురవాలని కప్పకాముడు పేరుతో గ్రామ మహిళలు కప్పలను బట్టలో చుట్టి రోకలి బండకు కట్టి ఊరేగింపుగా ఇంటింటికీ తిప్పారు. వానలు పడాలని ప్రార్థిస్తూ పాటలు పాడుతూ, ఆటలు ఆడి గ్రామ వీధులను సందడిగా మార్చారు. ఈ సందర్భంగా వారు ప్రకృతికి పిలుపునిస్తూ వానలు కురవాలని ప్రార్థనలు చేశారు. వర్షాభావం నివారణకు సంప్రదాయాలను ఆశ్రయిస్తూ ప్రజలు తమ నమ్మకాన్ని కొనసాగించటం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, బాలికలు, యువతులు, మాజీ సర్పంచ్ కట్టంగూరి పద్మ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పెద్ది రమేష్ గౌడ్

*కట్టంగూర్ జులై 13, ప్రభాతవార్త*

గోపా(గౌడ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్) నల్లగొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన పెద్ది రమేష్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గౌడ హాస్టల్లో జరిగిన జిల్లా కమిటీ నూతన సర్వసభ్య సమావేశంలో పెద్ది రమేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా పెద్ద రమేష్ గౌడ్ నల్లగొండ జిల్లా కేంద్రంలో భారతీయ జీవిత బీమా సంస్థలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ది రమేష్ గౌడ్ మాట్లాడుతూ గోపా విస్తరణ కు నియోజకవర్గ, మండల కమిటీల ఎంపికకు నిరంతరం కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన గోపా సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పెద్ది రమేష్ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా పద్మాశాలి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

*మేడిపల్లి, ప్రభాతవార్త :*



మండలంలోని కొండాపూర్ గ్రామంలో పద్మాశాలీ శ్రీ సిద్ధివినాయక సొసైటీ ఆధ్వర్యంలో గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఆడపడుచులు బోనమెత్తి అమ్మవారికి పసుపు కుంకుమలతో సామూహిక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కర్రె గంగాధర్, వడ్లగట్ట గణేష్, గుండేటి కమలాకర్, అల్లే రాజేష్, మహిళలు సంఘ సభ్యులు , యువకులు పాల్గొన్నారు.

# నేడు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

*హాలియా, ప్రభాతవార్త, జూలై 13:*

టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని సోమవారం హాలియా లోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో నిర్వహిస్తున్నట్లు అనుమల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు నోములభగత్ మరియు ఆప్కాబ్ మాజీ చైర్మన్ ఎడవెల్లి విజేందర్ రెడ్డి హాజరు కానున్నారు. కావున మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు మరియు ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# ఓపెన్ పదవ, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త, జూలై 13**: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి ఓ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ , ఇంటర్ అడ్మిషన్ పొందేందుకు అవకాశం కలదని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ కృష్ణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన వారు,ఆర్థిక ఇబ్బందులతో రెగ్యులర్ చదువు కొనసాగించలేని వారు ఓపెన్ టెన్త్ తీసుకోవడానికి అవకాశం ఉన్నదని, టెన్త్ క్లాస్ పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్ చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. కోర్సులు ఎం ఈ సి, సీఈసీ , హెచ్ ఈ సి ఇంగ్లీషు మీడియం మరియు తెలుగు మీడియం కలదని, ఇంటర్ ఒక సంవత్సరంలో పూర్తిచేసుకునే అవకాశం ఉందన్నారు. ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్స్ పొందాలనుకునేవారు 9010750686 ఫోన్ నెంబర్ను సంప్రదించాలని కోరారు. అప్లికేషన్ కొరకు కావలసిన సర్టిఫికెట్లు పదవ తరగతి కొరకు టి సి, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటోలు ఇంటర్మీడియట్ కోసం పై సర్టిఫికెట్లతో పాటు పదవ తరగతి మెమో తీసుకురావాలని తెలిపారు.

# ఈనెల 15న ఆర్యవైశ్య సంఘం రాజకీయ సదస్సు

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 13 :** ఈనెల 15న జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య సంఘం రాజకీయ సదస్సు ను నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తేలు కుంట్ల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ మ్రశెట్టి శ్రీనివాస్, ఆర్య సంఘం మహిళ విభాగం అధ్యక్షు రాలు నాంపల్లి భాగ్య ను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాన్ని ముఖ్యమైన సమావేశం గా భావించి ఆర్యవైశ్య సంఘం రాబోయే ఎన్నికలలో ఆర్యవైశ్యుల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

# ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**నల్లగొండ ప్రభాతవార్త జూలై 13 :** నల్గొండ జిల్లా జ్యూడిషల్ ఉద్యోగుల సంఘం అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు గా నూతనంగా రెండవసారి ఎన్నిక కాబడిన మాతంగి వీరబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీ లతీఫ్, జ్యూడిషల్ డిపార్ట్మెంట్ సంఘ కార్యవర్గ సభ్యులందరికీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ అధ్యక్షులు కార్యదర్శులకు, సంఘ సభ్యులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు కందుల విజయ్ కుమార్ జిల్లా కో కన్వీనర్ వినోద్ చారి, రాష్ట్ర కార్యదర్శి కామల్ల నరేష్, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు




# మహారాష్ట్రలో గౌతమ బుద్ధుడి విగ్రహ ఆవిష్కరణ



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** మహారాష్ట్ర హింగోలి జిల్లా బస్మత్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన తథాగతుడు గౌతమి బుద్ధిడి విగ్రహ ఆవిష్కరణలో అక్కడి నాయకుల ఆహ్వానం మేరకు తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పాల్గొన్నారు. ఆదివారం బస్మత్ సిటిలో భారీ ఎత్తున జరిగిన విగ్రహ ఊరేగింపు ర్యాలీతో పాటు ప్రత్యేకంగా నెలకొల్పిన మందిరంలో బుద్ధ విగ్రహ ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ బుద్ధం చరణం గచ్చామి సంఘం చరణం గచ్చామి అంటు త్రికరణ శుద్ధి, జీవ హింస చేయరాదు, సత్యం పలకాలని,అసత్యాన్ని ఆమడ దూరం పెట్టాలని మానవాళికి సమత మమతలు నేర్పిన మానవతా వాది గౌతమ బుద్ధుడు అని అందుకే మహానీయుడు బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించారని, ఆయన ఆశయాల కొనసాంగిపులో భాగంగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బస్మత్ నియోజకవర్గ ఇంచార్జీ మాదవ్ మోరే, రాజు ఎంగ్డో, రాజలు, సత్యనారాయణ, న్యాయవాది బెజ్జరపు ప్రేమ్ సాగర్, బొమ్మెన గోవింద్, తాళ్లపెల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై అగ్రవర్ణాల పెత్తనం ఏంటి...

## బీసీలమంతా ఏకమై హక్కుల సాధనకు పోరాడుదాం...



**కోరుట్ల, ప్రభాతవార్త :** తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి నేతల దాడి అమానుషమని, బీసీలపై అగ్రవర్ణాల పెత్తనం ఏంటని బీసీల హక్కుల సాధనకు బీసీలంతా ఏకమై ఐక్యతను చాటాలని మున్నూరు కాపు జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అన్ని వర్గాలు ఏకమై తెలంగాణను సాధిస్తే కల్వకుంట్ల కుటుంబం మేమే సాధించామంటూ గొప్పలు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రస్తుతం బీసీల ఐక్యత కోసం తీన్మార్ మల్లన్న పోరాడుతుంటే దానిని చూసి ఓరో లేక కల్వకుంట్ల కవిత బీసీల ఐక్యతకు పాటుపడతామంటూ బీసీలను అణగదొక్కాలని చూస్తున్నారని, బీసీలపై అగ్రవర్ణాల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. బీసీల హక్కుల సాధనకు ప్రతి ఒక్క బీసీ నాయకులు ఐక్యంగా పోరాడితే మన హక్కులను మనం సాధించుకోగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి, కార్యదర్శి సుధాకర్, క్యాషియర్, ఉపాధ్యక్షులు శంకర్ రాజేష్, లింగారెడ్డి, తిరుపతి, దొనకంటి గంగాధర్, దాసెట్టి రాజారెడ్డి, వెలిశాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాలలో అలరించిన మగువల గోరింటాకు ముచ్చట్లు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలో కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం ప్రధాన అడ్మిన్ అయిత అనిత అద్వర్యంలో ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ యందు ఏర్పాటు చేసిన కవయిత్రుల మగువల గోరింటాకు (మైదా)కు ముచ్చట్ల కార్యక్రమం ఆద్యంతంగోరింటాకు ముచ్చటగా కొనసాగింది. కవయిత్రులు ఈ సందర్భంగా ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు మహిళలు గోరింటాకు పెట్టుకోవటానికి ఆసక్తి చూపిస్తారు. ఆషాఢం నెల గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరమంటూ పెద్దలు చెబుతూ అని కవయిత్రులు ముచ్చటించుకున్నారుఈ సందర్భంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ పూర్వకాలం నుంచి వచ్చిన గోరింటాకు పెట్టుకోవటంలో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వాస్తవానికి భారతీయులు ఆచరించే ప్రతి ఆచారం వెనుక ఏదో ఒక ఆరోగ్య ప్రయోజనం దాగి ఉంటుందనేది అందరికీ తెలిపారు కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఆషాడ మాసాన మహిళలు, పిల్లలు గోరింటాకును పల్లె ప్రాంతంలనుండి తెచ్చుకొని చేతుల్లో వివిధ అకృతులతో అలంకరించకొని ముచ్చటగొల్పే పండుగా అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి ౖ, ములస్తం లావణ్య, రుంద్రంగి రమాదేవి, సవిత కంకటి, ఆరవ లక్ష్మీ ౖ, బద్రి రేఖ, బాలే శోభ, మద్దెల ప్రభాకర్, గుండేటి రాణి, బుర్ర శ్యామల, బోగ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## ఘనంగా మహా దిష్టికుంభ కార్యక్రమం

### - పాల్గొన్న బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహా దిష్టి కుంభ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు, జిల్లా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సీని యర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ మాజీ కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష , నాయకులు నీలం శేఖర్, కొండ కనకయ్య, మల్లేశం, హింగే కుమార్, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, గోపు మధు, రాకేష్, విజయ్ యాదవ్, సాయి పటేల్, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, ఆర్యవైశ్య నాయకులు మాడిశెట్టి కృపాల్, చేపూరి రవీందర్, పైడి శ్రీనివాస్, చీకోటి శ్రీహరి, నాగరాజు, కొమ్ము నటరజ్, కటకం శ్రీనివాస్, తాటికొండ రాంబాబు, డాక్టర్ వెంకటేశం తదితరులున్నారు.

# సెటిల్మెంట్ కేంద్రంగా మహిళ పోలీస్ స్టేషన్

## సీఐ బెదిరింపులకు ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

**మహిళల రక్షణ కోసం ఏర్పాటుచేసిన మహిళా పోలీస్ స్టేషన్లు సెటిల్మెంట్లకు అడ్డాలుగా మారాయి. లూప్ లైన్ పోస్టింగ్ గా భావించి మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా వచ్చే అధికారులు ల్యాండ్ ఆర్డర్ పోస్టింగ్ల కంటే ఎక్కువగానే సంపాదిస్తున్నట్లు ఎప్పటినుంచో విమర్శలు వినిపిస్తున్నాయి. న్యాయవ్యవస్థలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని తమ రక్షణ కోసం ఫిర్యాదు చేస్తున్న మహిళలను కాపాడాల్సిన పోలీసులు కౌన్సిలింగ్ లు కేసుల పేరిట నిందితులను పిలిపించి బెదిరింపులకు గురిచేసి అందిన కాడికి దండుకుంటున్నారు. తాజాగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బెదిరింపులకు భయపడి ఓ ప్రభుత్వ ఉద్యోగి సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య ప్రయత్నం చేసి మృతి చెందడం జిల్లాలో కలకలం రేపింది. కౌన్సిలింగ్లో నిర్వహించి కాపురాలను చక్కదిద్దాల్సిన పోలీసులు కాటికి పంపుతున్న వైనంపై వార్త ప్రత్యేక కథనం....**

చొప్పదండి పట్టణానికి చెందిన కడారి విజయ నర్సింగ్గం దంపతుల కుమారుడు కడారి శ్రావణ్ కుమార్ కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్గా విధులను నిర్వర్తిస్తున్నాడు. ఈయనకు 2021 జూన్ రెండున కరీంనగర్ కు చెందిన బత్తుల నీలిమాతో వివాహం అయ్యింది. బత్తుల నీలిమ ఆర్టీసీలో కండక్టర్ గా విధులను నిర్వర్తిస్తుంది. వీరికి నాలుగు సంవత్సరాల పాప ఉంది. 2024 సంవత్సరంలో భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి .ఈ నేపథ్యంలో కడారిశ్రావణ్ కుమార్ భార్య నీలిమ తన పుట్టింటికి వెళ్ళిపోయింది. తర్వాత నీలిమ 2025 జూన్ లో శ్రావణ్ అతని కుటుంబ సభ్యులపై వరకట్నం వేధింపుల ఫిర్యాదును కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ లో చేశారు.

**◆అసలు కథ మొదలయ్యింది ఇక్కడే....**

ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కాపురాన్ని చక్కదిద్దే ఎందుకు పలుమార్లు కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. కౌన్సిలింగ్లో వినని పక్షంలో కేసు నమోదు చేసి కోర్టుకు పంపించాల్సి ఉంటుంది. కోర్టుకు పంపే క్రమంలో పూర్తి విచారణ చేసి స్టేషన్ బెయిల్ కూడా ఇచ్చే అవకాశం ఉంటుంది. అయితే జూన్ నెలలో వచ్చిన ఫిర్యాదులో కౌన్సిలింగ్ నిర్వహించకుండా బెదిరించడంతో శ్రావణ్ స్టేషన్కు వెళ్లేందుకు భయపడ్డాడు. స్టేషన్ నుంచి ఒత్తిడి ఎక్కువ కావడంతో భయపడిన శ్రవణ్ ఈనెల 7న క్రిమిసం మార్గమందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యాయత్నానికి ముందు తన చావుకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత తన భార్య ఆమె తరపు బంధువులే కారణమని సెల్ఫీ వీడియో తీసి ఈ ఘటనకు పాల్పడ్డాడు. వారం రోజుల చికిత్స అనంతరం శ్రవణ్ ఆదివారం ఆస్పత్రిలో మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో శ్రవణ్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున గరికి చేరుకొని ఆందోళన నిర్వహించారు.

**◆ఆది నుంచి వివాదాస్పదమే....**

.మహిళా పోలీస్ స్టేషన్ కు కుటుంబ గొడవలతోపాటు భార్య భర్తల కేసులు వరకట్న వేధింపులు, షీ టీం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో ఈ తరహా నేరాలు ఎక్కువ కావడంతో మహిళా పోలీస్ స్టేషన్ మంచి ఆదాయ వనరుగా మారింది. ఫిర్యాదు రావడం ఆలస్యం ఉన్నట్టుగా నిందితులకు ఫోన్లు చేయడం బెదిరించడం స్టేషన్కు పిలిపించి సాయంత్రం వరకు కూర్చోబెట్టడం వంటి చేష్టలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సమాజంలో పరువు పోతుందని భావించి ఈ తరహా ఘటనలు నిందితులు కూడా బయటకు చెప్పకపోవడంతో మహిళా పోలీస్ స్టేషన్ ఆగడాలు బయటకు రావడం లేదు. గతంలోనూ ఓ ప్రేమ జంట పెళ్లి చేసుకున్న తర్వాత మూడు నెలలకు యువతిని తల్లిదండ్రులతో మాట్లాడిస్తామని చెప్పి తల్లిదండ్రులకు అప్పగించి యువకుల్ని అతని తండ్రిని జైలుకు పంపారు. మేజర్ గా ఉండి పెళ్లి చేసుకున్న ఇద్దరిని కౌన్సెలింగ్ పేరిట పిలిపించి విడదీసిన ఆ ఇన్స్పెక్టర్ కు అప్పటి ఉన్నతాధికారులు సపోర్ట్ గా నిలవడంతో వ్యవహారం బయటికి రాలేదు.

**◆కేసు నమోదు చేసిన పోలీసులు**

ప్రభుత్వ ఉద్యోగి శ్రవణ్ ఆత్మహత్యతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళనకు దిగడంతో వారిని శాంతిభజేసేందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని పోలీసు ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. ఈ మేరకు మహిళా డాన ఇన్స్పెక్టర్ శ్రీలతతో పాటు శ్రవణ్ భార్య తరపు బంధువులపై కేసు నమోదు చేసి ఆందోళనకారులను విరమణ చేయడంతో మృతదేహాన్ని తీసుకువెళ్లడంతో పరిస్థితి సద్దుమణిగింది. అయితే ఇన్స్పెక్టర్ పై కేసు నమోదు చేసిన పోలీసులు సొంత శాఖ అధికారులపై ఎలాంటి విచారణ చేసి శ్రవణ్ కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తారు మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై నిందితుల పట్ల అధికారులు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే......

## మృతుడి కుటుంబానికి సాయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:




ధర్మపురి మండలం నాగారం గ్రామానికి చెందిన పనుల రాజన్న అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మరణించగా, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆస్పత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత సాయం అందించారు. మృతదేహాన్ని హైదరాబాదు నుండి స్వగ్రామానికి తీసుకు వెళ్లడానికి సొంత ఖర్చులతో అంబులెన్స్ ను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర ఖర్చులకోసం రూ.10 వేలు నగదును అందించారు.

## అంగరంగ వైభవంగా ఓదెల మల్లన్న పెద్దపట్నం బ్రహ్మోత్సవాలు

ఓదెల ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో పెద్దపట్నం బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల ఆధ్యాత్మిక తన్వయత్వం మధ్యన అత్యంత వైభవంగా నిర్వహించారు వివిధ రాష్ట్రాలతో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చిన భక్తులు ఉత్సవాలను చూసి తరించారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, మంటపస్థాపన, శ్రీవీరభద్రారాధన, శ్రీభద్రకాళి ఆవాహన కార్యక్రమాలను కన్నుల పండగ గా జరిపారు పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని డబ్బు చప్పుల మధ్యలో శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా నిర్వహించినారు ఒగ్గు పూజారులు అత్యంత భక్తి శ్రద్ధలతో మైలపోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ మూర్తులను మైలపోలుపై ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఒగ్గు పూజారులు అందంగా తీర్చిదిద్దిన రంగుల పెద్దపట్నంపై ఉత్సవ మూర్తులను ఆశీనులను చేసి కప్పెరపట్టి అవాహన,లగ్నం తదితర కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. మల్లన్న పెద్దపట్నం బ్రహ్మోత్సవాల ప్రత్యేకతను తెలిపే కథతో ఒగ్గు కథకులు భక్తులకు తెల్లవార్లు కాలక్షేపాన్ని అందించారు. ఆయా ప్రాంతాల నుంచి తరలిచవచ్చిన జోగినీలు, భక్తులు డప్పు చప్పుళ్ల, నృత్యాల నడుమ తమ విన్యాసాలతో ఆకట్టుకున్నారు అనంతరం అర్ధరాత్రి అగ్నిగుండ ప్రజ్వలన కార్యక్రమాన్ని చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బి.సదయ్య ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించారు భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# వైభవంగా అతివల గోరంటాకు పండుగ

**- అందంతోపాటు ఆరోగ్యాన్నిచ్చే గోరింటాకు**

*జనగామ టౌన్, జూలై 2 (ప్రభాతవార్త):*
ఆషాడమాసం వచ్చిందంటే మన ఆడపడుచుల చేతులకి గోరింటాకు తప్పనిసరి... ఆషాడంతోపాటు అట్లతద్దిన, ఇతర శుభకార్యాలలో కూడా గోరింటాకు పెట్టుకోవడం మంచిదని పెద్దలు చెబుతారు.... ఈసందర్భంగా ఆషాడ మాసంలో అతివల గోరంటాకు పండుగను జనగామ జిల్లాకేంద్రంలోని జనగామరెడ్డి మగువా కిట్టి మహిళల ఆధ్వర్యంలో ఆదివారం అందానికి ఆనందానికి ప్రతీకగా నిలుస్తున్న గోరింటాకు పండుగ ఉత్సవాలను, అమ్మవారి పూజా కార్యక్రమాలను మహిళలు వైభవంగా నిర్వహించారు.





ఈసందర్భంగా సభ్యులందరూ నిర్దేశిత కాలంలో సమావేశమై అమ్మవారి విగ్రహానికి అలంకరణ చేసిన అనంతరం వరుసగా అందరూ గోరింటాకు నూరి పెట్టుకొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి సంబంధించిన భక్తి పాటలు తరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంవత్సరానికి కొన్నిసార్లు గోరింటాకును ఉపయోగించడం వల్ల మన ఆరోగ్యానికి మేలుజరుగుతుందని, ముఖ్యంగా ఆషాడంలో గోరింటాకు లేతగా, చిగుళ్లుగా ఉంటుందని, ఈ ఆకులను కోయడం కూడా ఆరోగ్యానికి మంచిదన్నారు. గోరంటాకు కేవలం అందంకోసమే కాదని ఆరోగ్యానికి కూడా ఎంతో మేలుచేస్తుందన్నారు. ఆషాడంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడుతుందని, ఈ మార్పువల్ల శరీరంలో కఫదోషాలు ఏర్పడుతాయని, గోరింటాకు శరీరాన్ని చల్లబరుస్తు వేడిని తగ్గిస్తుందన్నారు. దీనివల్ల దోషాలు మన శరీరాన్ని చుట్టుముట్టకుండా కాపాడుతుందన్నారు. అదేవిధంగా కొత్తగా పెళ్లయిన ఆడపడుచులు ఆషాడంలో పుట్టింటికి వస్తారని, ఈసమయంలో గోరింటాకు పెట్టుకోవడం వారి సౌభాగ్యానికి గుర్తుగా చెబుతారన్నారు. ఈ గోరంటాకు వేడుకలో తాడూరి మమత, ఆమెడపు హైమ, గోదల రమాదేవి, జిల్లెల జ్యోతి, చెట్టిపల్లి పుష్ప, చామకూరి కవిత, చల్ల కవిత, మాసపేట సునీత, చెంచారపు శ్రీలత, గొట్టం స్వప్న, గొట్టం రాధిక, గాడిపల్లి నళిని, గుండ స్వాతి, పప్పుల స్వాతి, నందికొండ వాణి, జీడిమెట్ల స్వప్న,బీరం మంజుల, రొండ్ల స్రవంతి, ఆలేటి మున్ని, అనిరెడ్డి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ప్రశాంతంగా ఎస్సీసెల్ అర్హత పరీక్ష!

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 (ప్రభాతవార్త):*
రాష్ట్ర ఎస్సీసెల్ ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు కాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల ఎంపికకోసం ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ పరీక్షకు 440మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ఈ పరీక్ష ఉదయం 10:30నుండి మధ్యాహ్నం 1:30వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అర్హత పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు 10నెలలపాటు ఉచిత భోజన వసతితో పాటు సివిల్ సర్వీస్ ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని షెడ్యూల్ కులాల సెల్ ప్రాంతీయ అధికారి డాక్టర్ జగన్ వివరించారు. పరీక్షలను పరిశీలించిన వారిలో ఎస్సీవెల్ఫేర్ అధికారి బి నిర్మల, కళాశాల పరీక్షలను నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రమాదేవి పాల్గొన్నారు.



## ఆచార్య శ్రీనివాసరావుకు సేవాజ్యోతి లైఫ్‌టైం అచీవ్మెంట్-2025 అవార్డు ప్రధానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 (ప్రభాతవార్త):*



పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో అల్లూరి సీతారామరాజు మెమోరియల్ ఆర్గనైజేషన్, విశాఖపట్నం వారు సేవ జ్యోతి లైఫ్ అచ్చివ్మెంట్-2025 అవార్డును శ్రీ శ్రీ మెమోరియల్ ట్రస్ట్, విశాఖపట్నం వారు సేవజ్యోతి స్టేట్ అవార్డు 2025ను కాకతీయ యూనివర్సిటీ, ప్రభుత్వ పాలనా శ్సాస్త్ర, హెచ్ఆర్ఎం ప్రొఫెసర్ శ్రీనివాస రావు పెదమళ్ళకు అందజేశారు చిన్నతనం రెండు సంవత్సరాలు అప్పుడే పోలియోవల్ల రెండుకాళ్ళు పోయిన అత్యంత ఆత్మవిశ్వాసంతో అంచలంచెలుగా ఎదుగుతూ కాకతీయ యూనివర్సిటీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా వరంగల్‌లో పని చేస్తున్నారు. శ్రీనివాసరావుకు యూనివర్సిటీలో అప్పజెప్పిన భాధ్యతలు, పదవులు అత్యంత నిజాయితీ, సమయపాలనా, అంకితభావంతో పని చేస్తూనే మరొక్క వైపు దివ్యాంగుడు కావున తన జాతి దివ్యాంగుల కొరకు నిరంతరం పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగుల సంక్షేమపథకాల పనితీరు మీద పిహెచ్.డి. 2006 చేశారు. అదేవిధంగా ఐసియస్ఎస్ఆర్ న్యూఢిల్లీ, మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల విద్య, ఉపాధి స్థితిగతుల మీద 2018లో పూర్తి చేశారు. తను మొత్తం 120వ్యాసాలు రాస్తే అందులో 60వ్యాసాలు దివ్యాంగుల సమస్యల మీదనే రాయటం జరిగింది. తన పర్యవేక్షణలో తొమ్మిది మంది డాక్టరేట్స్ పొందారు. ఇంకా పదిమంది రీసెర్చ్ స్కాలర్స్ గా కొనసాగుతున్నారు. శ్రీనివాసరావు ఒక అకాడమిక్‌గా సేవలందించడంతో పాటు గత 30సంవత్సరాలు నుండి దివ్యాంగుల సమస్యలు మీద నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నారు. "ఏ సొసైటీ ఫర్ రైట్స్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ డిఫరెంట్లీ ఎబ్లెడ్ పర్సన్స్" చైతన్యంచేసే సంస్థను నడుపుతున్నారు. అంతేకాక 1996 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో దివ్యాంగులందరితో పలు ఉద్యమాలు చేయటం జరిగింది. ఒక్క దివ్యాంగుల కొరకే కాకుండా అనేక దుర్మాతల మీద పనిచేసే సంఘాలకు నాయకత్వం, మార్గదర్శకాలు చేశారు. తాను ఇదవరకే రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిల్లో పలు అవార్డులు తీసుకొన్నారు.

## పేరా టైక్వాండోకు ఎంపికైన మాచర్ల కృష్ణవేణికి అభినందనలు

**-ఎన్ఆర్ఐ ప్రతినిధులు**

**రూ.1.50లక్షల అందచేత**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జనగామ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డుకు గల టీవీఎస్ షోరూం హాల్‌లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఎన్నారై డాక్టర్ అతికం గిరి, డాక్టర్ అతికం శ్రీనివాస్ గౌడ్ ఏషియా గేమ్స్ పేరా టైక్వాండోకు ఎంపికైన దివ్యాంగురాలు మాచర్ల కృష్ణవేణి ని అభినందించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్పూర్ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన మాచర్ల కృష్ణవేణి గౌడ్ చిన్నతనం నుండి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి దివ్యాంగురాలు అయినప్పటికిని ప్రతిభకు అంగవైకల్యం అడ్డుకాదని పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చు అనే లక్ష్యంతో చదువులతోపాటు క్రీడారంగంలో కూడా ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో భారతదేశ స్థాయిలో ఎన్నో ఛాంపియన్షిప్ లను అధిరోహించి గోల్డ్ మెడల సాధించి, నేడు భారతదేశం తరపున మలేషియాలో ఈనెల 28నుండి ఆగస్టు రెండో తేదీ వరకు జరగనున్న గేమ్స్‌కు ఎంపికై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గద్దం రాజు గౌడ్ ద్వారా తెలుసుకుని మాచర్ల కృష్ణవేణి మలేషియా వెళ్లడానికి 1.50లక్షలు ఖర్చవుతుంది(ఫ్లైట్ టికెట్, ఫుడ్ అండ్ హోటల్ అకామిడేషన్, ఎంట్రన్స్ ఫీ, లోకల్ ట్రాన్స్పోర్ట్, ప్లేయింగ్ కిట్) కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులకు నాతి గణేష్ ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించి మాచర్ల కృష్ణవేణి కిఖర్చుల నిమిత్తం రూ.1.50లక్షలను ఆర్థిక సాయం అందచేశారు. అలాగే వీర కళ కరాటే కోచ్ ఎండి.అబ్బాస్‌కు రూ.5వేలు గిఫ్ట్‌చెక్ అందజేశారు. ఆదివారం కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు ఎన్ఆర్ఐ డా.అతికం, స్థానిక ప్రతినిధులు నాతి గణేష్, డా.అతికం శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈసహకారాన్ని చూసి స్పందించిన గోపగోని సుగుణాకర్ జనగామ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు రూ.5వేలు, చిలువేరు



అబిగౌడ్ ఆర్టిఏ మెంబర్ రూ.3వేలు, బూడిద గోపి, బాల్నే వెంకట మల్లయ్య, దూడల సిద్దయ్య,భైరగోని మల్లేశం, తాళ్లపల్లి రాజుగౌడ్, దూడల రాజాసంపత్‌గౌడ్‌లు ఒక్కొక్కరు రూ.2వేల చొప్పున అందచేయగా, చీకట్ల నవీన్ గౌడ్ రూ.5వేలు చేతి ఖర్చులకోసం సహాయం నగదుగా అందజేశారు. ఈసందర్భంగా ముందుకు వచ్చి తనకు ఆర్థికసహాయం చేసిన కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి, స్థానికంగా నాయకులు, దాతలకు మాచర్ల కృష్ణవేణి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మలేషియాలో జరగబోయే ఏషియన్ గేమ్స్‌లో భారతదేశం తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి దేశానికి తెలంగాణ రాష్ట్రానికి తాను పుట్టిన జనగామ గడ్డకు పేరు ప్రఖ్యాతలు తెస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగోని నాగన్న, జిల్లా కమిటీ సభ్యులు బసవగాని మహేందర్, టీవీఎస్ షోరూం డీలర్ బొల్లపల్లి విశ్వనాథ్ గౌడ్, గోపా జిల్లా కోశాధికారి రాజా సంపత్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మార్క ఉపేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగయ్యకు కేయూ డాక్టరేట్

*తొర్రూరు జులై 13 (ప్రభాతవార్త*
మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు నాగయ్య వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించారు. తాజాగా వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా నాగయ్య డాక్టరేట్ అందుకున్నారు. తెలుగు విభాగంలో ప్రొఫెసర్ పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 'శిరంశెట్టి కాంతారావు సాహిత్యం-సమగ్ర పరిశీలన 'అనే అంశంపై పరిశోధన నిర్వహించి విజయవంతంగా పీహెచ్ డీ పూర్తి చేశారు. వలు అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో పాల్గొని పత్ర సమర్పణలు చేశారు. ప్రాథమిక విద్య స్వగ్రామమైన చెర్లపాలెంలో, ఇంటర్, డిగ్రీ తొర్రూరులో, పీజీ కాకతీయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశాడు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఎంఈడీ చదివారు. పీహెచ్ డీ పట్టా అందుకోవడం తనకెంతో ఆనందాన్నిచ్చిందని, తన పరిశోధనకు తగ్గ గుర్తింపు లభించిందని నాగయ్య తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు ఆయనను అభినందించారు.



# సిరిసిల్ల వార్త



## అక్రమ మట్టి ఇసుక రవాణా పై కఠిన చర్యలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలో అక్రమ మట్టి మరియు ఇసుక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ రూరల్ మండలంలోని కొడి ముంజ అనుపురం గ్రామ పరిసరాల్లో అక్రమ రవాణా చేస్తున్న 10 మట్టి త్రవ్వే యంత్రాలు మరియు వాహనాలను వేములవాడ ఇంచార్జి ఆర్డిఓ రాధాబాయి ఆదివారం సాయంత్రం సీజ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు అని బ్యానర్ తో అక్రమంగా తరలిస్తున్న మట్టి 4 టిప్పర్లు 2 ట్రాక్టర్లు 2 జెసిబి లు 2 హిటాచి యంత్రాలను వేములవాడ ఆర్డిఓ రాధాభాయి సీజ్ చేసి వారి పై కేసులు నమోదు చేశారు. జిల్లాలో ఎవరు అనుమతి లేకుండా అక్రమ మట్టి మరియు ఇసుక రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.



# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని పెద్దలింగాపూర్ లో ఆదివారం సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు బిజెపి అధ్యక్షుడు అనిల్ పేర్కొన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అమ్ముల అశోక్ యాదవ్,పయ్యావుల బాలయ్య యాదవ్,కొలనూరి ముత్తక్క,కరేడ రమణారెడ్డి, తుమ్మనపల్లి కమలాకర్ రావు, పినికాశి అనిల్ కుమార్, కుమ్మరివేని చరణ్,కేతిరెడ్డి నారాయణరెడ్డి,అరకుటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి హేయమైనది

## మునుకుంట్ల నర్సింహాగౌడ్

చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త

బిసి నినాదంతో బీసీలను సంఘటితం చేస్తూ ప్రజా ఆదరణ పొందుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఎమ్మెల్సీ కవిత దాడి చేయించడం హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని టిడిపి రాష్ట్ర నాయకులు మునుకుంట్ల నర్సింహాగౌడ్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో బిసిల అభివృద్ధి, సంక్షేమం, రిజర్వేషన్లను పట్టించుకోని కల్వకుంట్ల కుటుంబం నేడు అధికారం చేజారగానే బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకులు, ప్రజలపై భౌతిక దాడులకు అప్పడటం సరికాదన్నారు. రాజకీయంగా తీన్మార్ మల్లన్నను ఎదుర్కోలేక, బిసిలను సంఘటితం చేయడాన్ని జీర్ణించుకోలేక అనుచరులతో కవిత భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. భే షరతుగా బిసిలకు, తీన్మార్ మల్లన్నకు క్షమాపణలు చెప్పాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బిసిలు సంఘటితమై ప్రజాస్వామ్య పద్దతిలో తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు.

## సిసి రోడ్డు పనుల పరిశీలన

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 13

స్థానిక శాసన సభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం నిధులతో నార్కట్‌పల్లి పట్టణంలోని 10 వార్డు ఎస్సీ కాలనీ లో వేస్తున్న సీసీ రోడ్డు పనులను చిట్యాల వ్యవసాయ కమిటీ మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు.ఆయన వెంట మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజాపురం సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ శంకర్,ఎట్టబోయిన మహేష్,కమ్యూనిస్ట్ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు మంద మారయ్య,బోడ ధోనీ, గోపాల్, బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని నియంత్రించకుంటే పరిశ్రమలను ముట్టడిస్తాం

## సిపిఐ ఎమ్మెల్సీ నెల్లకంటి సత్యం

చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ ప్రాంతంలోని పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలని, లేని పక్షంలో పరిశ్రమలను ముట్టడిస్తామని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లకంటి సత్యం హెచ్చరించారు. చౌటుప్పల్ సిపిఐ మండల 7వ మహాసభ పిల్లి శంకర్, కడవేరు కౌసల్యల అధ్యక్షతన ఆదివారం చౌటుప్పల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని యాదాద్రి జిల్లా సిపిఐ కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఉజ్జిని నారాయణరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతం పునాదులపై దోపిడి వ్యవస్థను కూలదోసే చైతన్యవంతమైన కార్మిక కర్షక ప్రజా పోరాటాలతోనే శ్రామిక రాజ్యం స్థాపన నిర్మిస్తామని, అప్పుడే అసమానతలు లేని కొత్త సమాజంలో పేదల బతుకులు మారుతాయన్నారు. కుల, మత, ధన ప్రాంత ప్రాతిపదికన ప్రజల మధ్య వైరుధ్యాల సృష్టిస్తూ అడ్డదారుల్లో వక్ర పద్దతుల్లో నేటి రాజకీయ వ్యవస్థ కొనసాగుతుందన్నారు. నీచ రాజకీయాల దేశానికి ప్రజా స్వామ్యానికి పెను ప్రమాదకరమన్నారు. రాజకీయాల్లోకి యువత, విద్యార్థులు నిస్వార్థంగా సేవలందించేందుకు ముందుకు రావాలన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అమీత్‌షా కమ్యూనిజాన్ని అంతు చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారని, కమ్యూనిజానికి అంతం లేదన్నారు. దోపిడి ఉన్న ప్రాంతాల్లో కమ్యూనిజం పుట్టుకొస్తుందన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను అంతం చేయడం సబబు కాదని, బూటకపు ఎన్‌కౌంటర్లను వెంటనే ఆపాలన్నారు. సిపిఐ శ్రేణులు నిత్యం ప్రజల సమస్యలను తెలుసుకుని వారితో మమేకమై ఉద్యమాలను నిర్వహించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. మల్కాపురం, ఖైతాపురం, డి.నాగారం, పీపల్‌పహాడ్, తంగడపల్లి, లక్కారం, చౌటుప్పల్ చెరువులను కృష్ణా జలాలతో నింపాలని, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సర్వీసు రోడ్డును వెంటనే పూర్తి చేయాలన్నారు. చౌటుప్పల్‌లోని ఆర్టీసి స్థలంలో డిపోను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ మహాసభల్లో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, బచ్చనగోని గాలయ్య, పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జక్క దయాకర్‌రెడ్డి, కలకొండ సంజీవ, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ యాదవ్, కొందూరు వెంకటేశం, ఉడత రామలింగం, దాసరి అంజయ్య, ఎస్.ఎ.రెహ్మాన్, దాసరి యాదయ్య, కుంటి పావయ్య, సింగపంగ బుచ్చయ్య, బోయిని యాదయ్య, రొండి నర్సింహ, గడ్డం యాదయ్య, దాసరి కృష్ణ, గుండెబోయిన భాస్కర్, దాసరి మనోహర్, బద్దుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల వాహనం పట్టివేత

చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీల్లో భాగంగా ఐచర్ వాహనంలో గోవులను అక్రమంగా తరలిస్తుండటంతో వాహనాన్ని ఆదివారం తెల్లవారు జామున పట్టుకున్నారు. కోదాడ సంత నుంచి కొనుగోలు చేసిన 14 పశువుల్లో 12 ఆవులు, 2 ఎద్దులు ఉన్నాయని, వాటిని అక్రంగా ఒకదానిపై ఒక్కటి కట్టేసి హైద్రాబాద్‌లోని బహదూర్‌పూరకు తరలిస్తున్నట్లు వాహన డ్రైవర్ ఎండి.అంజద్, ఎండి.పాషాలు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి పట్టుబడిన పశువులను రాజాపేట గోశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు

# నర్కెట్పల్లి మండలం చౌడంపల్లి గ్రామ వాసి సైంటిస్టుకు డాక్టరేట్. .

నార్కట్‌పలిల ప్రభాతవార్త జూలై 13

సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డులో శాస్త్రవేత్తగా పని చేస్తున్న,నార్కెట్పల్లి మండలం చౌడంపల్లి వాసి దామెర ఆంజనేయులు ఉస్మానియా యూనివర్సిటీ, జియాలజీ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు. "యు-పబ్ జిర్కాన్ జియోక్రోనాలజి, జియోకెమిస్ట్రీ అండ్ జెనెసిస్ ఆఫ్ పాలియో టు మెసోప్రొటెరోజోయిక్ గ్రానిటోయిడ్స్ అండ్ థెయిర్ జియోడైనమిక్ సిగ్నిఫికెన్సు" (శిలల వయస్సు, కంపోజిషన్ వాటి ప్రముఖ్యత) అనే అంశముపై, సి.ఎస్.ఐ.ఆర్ఎన్.జి.ఆర్.ఐ ప్రధాన శాస్త్రవేత్త డా. ఈవీఎస్ఎస్కె బాబు మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె. శ్రీనుల అద్వర్యంలో పరిశోధన చేసి, పలు ఆర్టికల్స్ రాసి , పరిశోధన గ్రంధం సమర్పించినందుకు డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. మార్గనిర్దేశం చేస్తు, సలహలు మరియు సూచనలు చెస్తారు. భూగర్భ జలాలపై రైతులకు అవగాహన కలిపిస్తున్నారు. ఇటీవల బ్రాహ్మి వెలుగులోకి తెచ్చి, సమస్యకు పరిష్కారం గుర్తించారు. ఆంజనేయులు డాక్టరేట్ పొందినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తముచేస్తు, అభినందించారు.

# చౌటుప్పల్‌లో అనుమానిత వ్యక్తుల నుంచి గంజాయి చాక్లెట్ల పట్టివేత

చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలో ఆదివారం సాయంత్రం విజిబుల్ పోసింగ్, వాహనాలను తనిఖీల్లో భాగంగా ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానితంగా సంచరించడాన్ని గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వారి వెంట ఉన్న బ్యాగులను తనిఖీ చేశారు. వారి వివరాలను సేకరించగా బీహార్‌కు రాష్ట్రం చాపా జిల్లా బనియాపూర్ మండలం హర్‌పుర్ కారా గ్రామానికి చెందిన సునీల్ రాయ్(21), అదే గ్రామానికి చెందిన బిట్టు యుమార్(20) లకు చెందిన బ్యాగుల్లో బట్టల మధ్యన 8 చాక్లెట్ ప్యాకెట్లను గుర్తించారు. ఇవేమిటని ప్రశ్నించగా పోలీసులకు పొంతన లేని సమాదానాలు చెప్పసాగారు. అనుమానం వచ్చి తిరిగి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టగా గంజాయి చాక్లెట్లు అని చెప్పారని, బీహార్ నుంచి తీసుకువచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌ను తరలించారు. వారి వద్ద నుంచి చాక్లెట్ల ప్యాకెట్లు, ఒక కీ ప్యాడ్ ఫోన్‌లను స్వాదీనం చేసుకుని కేసు ధర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# అనంత స్వర్ణగిరి రామాలయంలో ఘనంగా గురుపూజోత్సవాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 13

మండలంలోని మాంపద్ర కక్కిరేణి శివారులో గల అనంత స్వర్ణగిరి శ్రీశ్రీ పట్టాభి రామాలయంలో ఈ నెల 10 నుండి 13 ఆదివారం వరకు గురుపూజోత్స వాలు ఘనంగా నిర్వహించారు.అనేక బిరుదులు పొందిన పురోహితులు ఉత్తరపల్లి నరసింహాచార్యులకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంఠ చార్యుల ఆధ్వర్యంలో ఆయన శిష్యులు గట్జోజు విక్రమాదిత్య, చొల్లేటి పవన్ కుమార్ శర్మ, నాగార్జున, నవీన్ శర్మ, ముసోజు నవీన్ చార్యులు ,కొత్తపేట నరసింహచార్యులు ,యాట వెంకన్న ,దొండ భిక్షం,మహేష్ తదితరులు గురువందనం చేసి సత్కరించారు.

# ప్రజల ఆలోచనలపై ముద్ర వేయగల శక్తి ఉన్నవారు ఉపాధ్యాయులు

**-ఎంపి ఈటల రాజేందర్**

కమలాపూర్, ప్రభాతవార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గూడురు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు అచ్చె మురళి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, పిఆర్‌టియు అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు అత్యంత ప్రతిభావంతులని, వారు పిల్లల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు సామాజిక స్పృహ మరియు, మానవ సంబంధాల గురించి ఎక్కువగా తెలుసుకుంటారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లలు సరిగ్గా చదువుకోకపోతే సమసమాజం సాధ్యం కాదని, పేదరికం తగ్గదని ఈటల



రాజేందర్ తెలిపారు. భూమి ఉన్న అన్ని గవర్నమెంట్ స్కూల్స్‌ను సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లా అప్‌గ్రేడ్ చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. టీచర్లు ప్రజల ఆలోచనలపై ముద్ర వేయగల శక్తి ఉన్నవారని, మురళి పదవి విరమణ సందర్భంగా ఆయన ఆరోగ్యంగా ఉండాలని, సామాజిక స్పృహ పెంచేలా పనిచేయాలని ఈటల రాజేందర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు గొప్పవారు అయితే టీచర్లు జీవితకాలం గుర్తు పెట్టుకుంటారని, ఇతర దేశాల్లో విద్య ఉచితంగా అందిస్తున్నారని, మన దగ్గర ఇవ్వలేకపోతున్నామని ఆయన అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలవైపు మొగ్గు చూపుతున్నారని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయాలని ఆయన కోరారు. అనంతరం పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడిని ఈటల రాజేందర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్‌టియు కర్ణాకర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, పంజాల కృష్ణమూర్తి, వెంకట్రాజం, రాఘవరెడ్డి, పద్మారెడ్డిలతో పాటుపలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో లలిత సహస్రనామ పారాయణం..

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:



జమ్మికుంట జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయం (బొమ్మల గుడి) సకాలంలో వర్షాలు కురువాలని కరువు కాటకాలు పోవాలని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ అన్నపూర్ణదేవికి 15పర్యాయాలు శ్రీ లలితా సహస్రనామ పారాయణం పఠించారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభించి, మధ్యాహ్నం 2.30గంటల వరకు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవాసమితి, భవాని భజన మండలి భక్తులు పారాయణం చేసారు. ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు వితరణ చేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంజీత్‌కు ఘన సన్మానం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



సర్వాయి పాపన్న మొకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు గండి రంజీత్‌కుమార్‌గౌడ్ ఎంపిక కావడం పట్ల జమ్మికుంట పట్టణంలోని చాణక్య, విస్‌డమ్ కళాశాల యాజామాన్యం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల యజమాని దబ్బెట రవీందర్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించడంతో పాటు గత 20సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారిధిగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారు స్పందించి సత్వర చర్యలు అందించేల కృషి చేస్తున్న గండి రంజీత్‌కుమార్‌గౌడ్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విస్‌డమ్ కళాశాల ప్రిన్సిపల్ విజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్, మల్లారెడ్డి, రవీందర్, శ్రీనివాస్, సదానందం, సంపత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

## మద్దతు తెలిపిన పద్మశాలి సంఘం నేతలు..



వీణవంక, ప్రభాతవార్త:

వీణవంక మండలం కొండపాకలోని ఇసుక రిచ్ నుండి ఇసుక రవాణా జరుగుతున్న లారీల పనిలో కొండపాక గ్రామస్తులకు మాకు అవకాశం కల్పించాలని హిమ్మత్ నగర్ గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారానికి నాలుగోవ రోజుకు చేరుకుంది. కొండపా గ్రామస్తులకు క్వారీ యాజమాన్యం పని కల్పించారని, తమ గ్రామంలోని వారికి సైతం పనికల్పించాలని చేస్తున్న ఈ దీక్షకు అదే గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నేతలు తమ మద్దతు తెలిపారు. తమ న్యాయమైన దీక్షకు సంఘీభావం తెలిపిన పద్మశాలి సంఘం నేత ఆడెపు రాజు, ఉపాధ్యక్షులు జడల కుమారస్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జడల శ్రీకాంత్, బిజెపి నేత తిరుపతిరెడ్డిలు దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

## ఈ నెల 21న హుజురాబాద్ సిటి సెంటర్‌లో.. మెగా జాబ్‌మేళా..

**-ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

**-విద్యావంతులైన యువతి, యువకులకు సదావకాశం.**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సిటీ సెంటర్‌లో ఈ నెల 21 సోమవారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులైన యువతి, యువకులు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్, ఎంటెక్, డిప్లొమా, విద్యార్హతలు గల నిరుద్యోగులకు రాష్ట్రంలో పేరెన్నికగన్న పెద్ద పెద్ద ఐటి సంస్థలు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ యువతి, యువకులకు విజ్ఞప్తి చేసారు. ఈ జాబ్‌మేళాలో 70పైగా ప్రముఖ కంపెనీలు, 3000లకు పైగా ఉద్యోగ అవకాశాలు ఐటి సంస్థలు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఫ్రెషర్స్, అనుభవం ఉన్న వారికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. ఎలాంటి తత్సారం చేయకుండా ఉత్సాహవంతులైన నిరుద్యోగ యువతి, యువలకు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు వారి కెరియర్‌కు ఇది ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. హుజురాబాద్ యువత భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని జారవిడుచుకోవద్దని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ సమాచారాన్ని వారి వారి గ్రూప్‌లలో పార్వర్డ్ చేసి మీ తోటి మిత్రులకు, సహకరించాలని ఆయన కోరారు.

## రేపు బిజెపిలో చేరేది.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కాదు.. సిఎం రేవంత్ రెడ్డి

**-ఇదిఖాయం: బిఆర్ఎస్‌వి నేత కొమ్ము నరేష్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీతో చట్టపట్టాలు వేసుకుని తిరుగుతున్నది కాంగ్రెస్ పార్టీ అని, రానున్న కాలంలో బిజెపి చేరబోయేది ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కాదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బిజెపి చేరడం ఖాయమని, బిఆర్ఎస్వి అధ్యక్షులు కొమ్ము నరేష్ సంచలన ఆరోపణలు చేసారు. రెండు రోజుల క్రితం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కమలాపూర్ మండలంలో కౌశిక్‌రెడ్డిపై చేసిన ఆరోపణలు నిరాదారమని, ఒడితల ప్రణవ్ బిఆర్ఎస్ పార్టీ నుండే కాంగ్రెస్ పార్టీలోకి అడుగుపెట్టావని, తిరిగి ఎదో ఒక రోజు బిఆర్ఎస్ పార్టీలోకి వస్తావని, బిఆర్ఎస్వి నేత జోస్యం చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో బిజెపితో కలిసిపోతున్న దాఖలాలు ఎక్కడ చూసిన కనిపిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్‌రెడ్డి బిజెపితో ఉన్న అవినభావ సంబంధం మరింత పెంచుకుంటూ, ఆ పార్టీ పరువు, ప్రతిష్టతను తాకట్టు పెట్టారని నరేష్ ఆరోపించారు. ఒడితల ప్రణవ్ ముందుగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మీ పార్టీని నమ్ముకుని నీకు ఓటు వేసిన ప్రజలకు నీ చేతనైన సహాయం చేయ్.. ఎంతసేపు బిఆర్ఎస్ పార్టీని విమర్శించే పని సరికాదని నరేష్ అన్నారు. బిజెపి కేంద్ర సహాయ మంత్రి అధికార కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు పలువురు హాజరైనారని, వారు సైతం బిజెపి పార్టీలో చేరినట్లేన అని నరేష్ ప్రశ్నించారు. మరోమారు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని బిఆర్ఎస్వి నేత కొమ్ము నరేష్ తేల్చి చెప్పారు.

## కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వంశీ

నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన పంబి వంశీకృష్ణ ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణను పట్టణ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మాధవరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ఐఐటి ఖారగ్పూర్‌లో సీటు సాధించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కుమార్తె

**◗ అభినందించిన లయన్స్ క్లబ్, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఐఐటి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులను సాధించి దేశంలోని ప్రతిష్టాత్మక



ఐఐటీల్లో ఒకటైన ఖారగ్పూర్ సీటు సాధించిన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కుమార్తె సంజిత రెడ్డిని, లయన్స్ క్లబ్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి విజయ ప్రస్థానాన్ని వారి కూతురు సంజిత రెడ్డి సైతం కొనసాగించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. తండ్రికి తగ్గ కూతురు, చిన్ననాటి నుండి చదువు పట్ల మక్కువ చూపెడుతూ, తరగతి గదిలో సైతం చురుకుగా వ్యవహరిస్తూ, వివిధ పరీక్షల్లో పై చేయి సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు.ఇటీవల కాలంలో నిర్వహింపబడినటువంటి ఐఐటి అడ్వాన్స్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి భారతదేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ఒకటైన ఖారగ్పూర్‌లో సీటు సాధించడం చాలా చారిత్రాత్మక విజయమని తెలిపారు.భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో మరిన్ని అత్యుత్తమ విజయాలతో కెరీర్ ను కొనసాగించి అనుకున్నటువంటి లక్ష్యాలను నెరవేర్చి కరీంనగర్ జిల్లా కీర్తి ప్రతిష్టలను రెట్టింపు చేయాలని వారు ఆకాంక్షి ంచారు. కుమార్తె విజయానికి అన్నివేళలా సహకరించి విశ్వాసాన్ని పెంపొందించి అపూర్వ విజయం సాధింపచేసిన తల్లిదండ్రులైన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి డాక్టర్ వనజా రెడ్డి లను సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తన కూతురు జాతీయ స్థాయి పరీక్షల్లో అపూర్వ సాధించడమే కాకుండా ప్రతిష్టాత్మక ఐఐటి ఖారగ్పూర్ లో సీటు సంపాదించడం కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయం అని తెలిపారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను ఆశయాలకు అనుగుణంగా కృషిచేసి లక్ష్యాలను సాధించాలని తద్వారా తల్లిదండ్రులకు గొప్ప బహుమానంగా ఇచ్చిన వారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ కెప్టెన్ బి .మధుసూదన్ రెడ్డి, జగదీశ్వర చారి,రమేష్,ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గసిరెడ్డి జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అల్ఫోర్స్ రివయాత్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయని ముఖ్యంగా వారు ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం దేశరాజపల్లెలోని ఒక ప్రైవేటు వేదుక మందిరంలో అట్టహాసంగా వేదుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ జూని యర్ కళాశాలల రివయాత్ కార్యక్రమ ప్రారం భోత్స వానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు సాంస్కృతిక కార్య క్రమాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించా లన్నారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదుర్కొనటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడానికి తప్పనిసరిగా సాం స్కృతిక కార్యక్రమాలలో పాల్గొ నాలని చెప్పారు.సాంస్కృతిక కార్య క్రమాల ద్వారా సంస్కృతి సాంప్ర దాయం పరిరక్షి ంచడమే కాకుండా దేశ కళల ఔన్నత్యాన్ని ఇతరులకు చాటి చెప్పవచ్చుని అభిప్రాయ పడ్డారు.సాంస్కృతిక కార్యక్ర మాలకు విద్యా ప్రణాళికలో ప్రత్యేకత ఇవ్వాలని దీంతో విద్యార్థులకు చదువుకునేందుకు ఆసక్తి పెంపొం దించుకుంటారని తెలిపారు.వేదుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక ప్రదర్శనలు, నాటికలు ఆలోచింపచేసాయి. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇటీవల కాలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిం పబడిన ఐఐటి, నీట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీ, ఎన్ఐటి, ఐఐటీ, మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించిన,



సాధించబోయే విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులను ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాప కులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు...

# మైసమ్మగడ్డలో ఘనంగా పోచమ్మ బోనాలు

**మహిళల నృత్యాలతో ఆకట్టుకున్న బోనాల జాతర**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆశాఢమాసం సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలో ఆదివారం, బుధవారం రోజుల్లో ఊరుర, వాడ, వాడల పోచమ్మ బోనాల ఉత్సవాలు జరుపుకుంటున్నారు.అందులో భాగంగా జగిత్యాల విద్యానగర్ మైసమ్మగడ్డ కాలానివాసులు ఆదివారంగ్రామ దేవతలైన పోచమ్మకు బోనాలు సమర్పించిన మహిళలు పాడి పంట, కుటుంబాలను చల్లగా చూడాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, సమాజం ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు చేశారు.విద్యానగర్ మైసమ్మ గడ్డ కాలనీ వాసుల బోనాలను ఇంటిఇంటికి వెళ్లి డప్పు చప్పుళ్లతో ఎదుర్కొని వచ్చి బోనాలతో మహిళలు ఒక చోట చేరి సామూహికంగా మిషన్ కాంపౌండ్, అన్నపూర్ణ చౌరాస్తా మీదుగా పోచమ్మ గుడికి మహిళల నృత్యాలతో, ఆట పాటలతో చేరుకొని పోచమ్మకు బోనాలు సమర్పించారు.అనంతరం మైసమ్మ, లక్ష్మీ మాతలకు ఒడిబియ్యం పోసి, చీర, సారె పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో తాండ్ర సురేందర్, కటారి చంద్రశేఖర్ రావు, ఎన్నం నర్సింహా రెడ్డి, మోటల కృష్ణ, రాజేందర్, మల్లారెడ్డి, ఎన్నం కిషన్ రెడ్డి, సత్యం పంతులు,కాశెట్టి తిరుపతి,మురళి,గోవు రాజేష్, బీరుపూర్ శేఖర్, సత్యనారాయణ గౌడ్, చుక్కవేణు,మంత్రి వేణుగోపాల్,రాజేశ్వర్ రావు,ఎన్నం మధుకర్ రెడ్డి,ఓంప్రకాష్,కిట్టు,కరెంట్ శంకర్, చిన్నారెడ్డి, తిరుపతి,కాశెట్టి శ్రీధర్, బొడ్డు మల్లయ్య, రాజేందర్ రావు,గంగాధర్,ధర్మేందర్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.








# మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కలకుంట్ల లక్ష్మీ రాంచందర్ రావు తల్లి మాణిక్యమ్మ, అలాగే లింగాపూర్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు తండ్రి గాలిపల్లి చంద్రయ్య ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. ఆదివారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఆరేపల్లి మోహన్ మాజీ ఎంపీటీసీ లక్ష్మీ వారి కుటుంబ సభ్యులను, ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జేరిపోతుల సతీష్, నాయకులు కోరుకంటి శ్రీనివాసరావు, ఎండి తాజుద్దీన్, రుద్రవరం జంపయ్య, పెంచోట నిరంజన చారి, వెల్ది వీర చారి, తదితరులు పాల్గొన్నారు.

# దేవంపల్లి గురుకుల పేరెంట్స్ కమిటీ నియామకం

**◙చైర్మన్‌గా బి. బాబు**

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పేరెంట్స్ కమిటీ నూతనంగా ఎన్నికైనట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం ఆదివారం తెలిపారు. గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులతో నూతన కమిటీ సందర్భంగా ముందుగా సమావేశం నిర్వహించారు. దేవంపల్లి గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా వరుసగా రెండవసారి బి. బాబు (దేవంపల్లి) ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా ఆర్. అంజయ్య, జి. మమత, ట్రెజరర్ పి. సతీష్ కుమార్, కె. రమాదేవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కే. సృజన, ఎం. వాణి, కె, సరిత, ఎస్. రజిత, ఏ. శ్రీనివాస్, కే.గోపాల్, ఎం. సారయ్య,ఎం. సంపత్ నూతనంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల నిర్వహణ అధికారిగా ప్రిన్సిపాల్ జగన్నాథం వ్యవహరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పేరెంట్స్ కమిటీ చైర్మన్, సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జగన్నాథం నూతన పేరెంట్స్ కమిటీ సభ్యులందరికీ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గురుకుల పాఠశాలల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ సభ్యులు సహకరించాలని ప్రిన్సిపాల్ జగన్నాథం కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

*బీబీనగర్, జూలై 13 ప్రభాతవార్త:*

సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు అన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పునాది గాని కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బునాదిగాని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువల మరమ్మత్తుల పనులకు రూ.500 కోట్ల నిధులు ప్రభుత్వాన్ని నుండి మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాల్వల మరమ్మతు పనులు పూర్తి కావడానికి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, భువనగిరి



మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొమ్మ గోని ప్రతిభ బస్వయ్య గౌడ్, మక్త అనంతారం గ్రామ శాఖ అధ్యక్షులు జంగయ్య, వెంకటేష్, మహేందర్, ఎం.డి మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ల పెంపు కోసం మహాగర్జన

*: ఆత్మకూరు(ఎం), జూలై 13 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం దివ్యాంగుల పెన్షన్, ఆసరా పెన్షన్ దారుల కోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన పెన్షన్ పెంపును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వచ్చే ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మహా గర్జన పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ వెల్లడించారు. మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంను నాయకులు దండు గోపాల్, జానకిల అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, విహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అన్ని రకాలైన ఆసరా పెన్షన్ లను పెంచాలని డిమాండ్ చేస్తూ, జూలై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమేనని, వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసాగా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్పనేతని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మానవతా కోణంలో ఆసరాలేని వారికి అండగా నిలవాలని అన్నారు. అనంతరం నూతనంగా విహెచ్ పిఎస్ వృద్ధుల, వితంతువుల ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ ఆసరా పెన్షన్ దారుల సంఘం నాయకులు దండు యాదగిరి ముదిరాజ్, సంగి యాదమ్మ, ఏనుగు సత్తి రెడ్డి, కోడిత్యాల జనార్దన్ గుప్త, ఏలూరి సిద్ధిరాములు, ఏనూగు లక్ష్మా రెడ్డి, వస్తుపుల సోమయ్య మాదిగ, జమ్ముల నర్సిరెడ్డి, మద్దికుంట గోపాల్, తాడూరి సాయిలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ, మేడి రామ్ లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగు అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల కార్యక్రమం

*బీబీనగర్, జూలై 13 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగళ్ళ బాబురావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాలుగో వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఉప సర్పంచ్ కడెం సాయిలు సన్మానించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ జ్ఞానమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ భుషపాక మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు పాండు, కడెం జంగయ్య,



మొలగరం బాల నరసింహ్మా, మంద అశోక్ బొడ్డు శివ బాబు, శివగల్ల భానుచందర్, బొడ్డు భాస్కర్, మునిగళ్ళ కృష్ణ, బండారి రాము, ఎడ్ల బాబు, మంద ఆనంద్, మొలగరం భరత్, లోకేష్, రాము, కాడిగళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండగ

*భువనగిరి రూరల్ జూలై 13 ప్రభాతవార్త*

: భువనగిరి పట్టణ కేంద్రంలోని కుమ్మరి వాడలో పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు నిర్వహించారు. బోనాల పండగకు ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డికి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలకడంతో పోచమ్మ తల్లిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్,



నాయకులు తాడేం రాజశేఖర్, కాలేరు లక్ష్మణ్, అశోక్, సుభాష్, సురేష్ యాదవ్, నితీష్, సూరజ్, యాస సంతోష్, ఇండ్ల శ్రీను, సైదులు, శివకుమార్, విక్రమ్, కుమ్మరి కుల సభ్యులు కిష్టయ్య, చంద్రయ్య, బాలసతయ్య, సత్యనారాయణ, తడూరి అంజయ్య, బాలశంకర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు

*బీబీనగర్, జూలై 13 ప్రభాతవార్త:*

మండలంలోని నెమరగొముల, జియాపల్లి గ్రామాలలో ఆదివారం తెలంగాణ ప్రజల ఆత్మీయ పండుగగా, ఆధ్యాత్మికతతో పాటు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. బోనాల పండుగలో పోతరాజులు, ఘటాల ఊరేగింపు, తెలంగాణ డప్పు వాయిద్యాల మధ్య నిర్వహించారు. ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగ లో భాగంగా సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి బోనాల పండుగ రోజుననే ఈ రెండు గ్రామాల్లో బోనాల ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా స్టోన్స్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెల్మే శ్యామ్, మన్నే బాలరాజు, మన్నె రాజేశ్వర్, ఆముదాల పాండు తదితరులు పాల్గొన్నారు



## డ్రైనేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

*భువనగిరి, జూలై 13 ప్రభాతవార్త:*



మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర డ్రైనేజ్ సమస్యలపై బీజేపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బ్రహ్మంగారి గుడి నుండి సీతానగర్ కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజ్ పనులు నెలరోజులుగా ఆలస్యం కావడంతో, అక్కడి విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే 40 రోజులుగా పనులు నిలిచిపోయినప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, యంజాల నర్సింహారావు, బెల్లంకొండ ఉపేందర్, పట్నం శ్రీశైలం, పట్నం వేణు, మల్ల రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, కార్యదర్శి కొలిచెలిమి మల్లికార్జున్, మంగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

*తిరుమలగిరి జూలై 13 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం రోజు జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభకు సంబంధించి అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అన్నారు. ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పని చేస్తున్నాము, 1200 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులు నిర్వర్తిస్తారు అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బంది, నల్గొండ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఆర్వీఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన పోలీసు సిబ్బంది విధులు బ్రీఫింగ్ కార్యక్రమం కు ఎస్పీ నరసింహ ఐపిఎస్ హాజరై విధుల నిర్వహణ గురించి సలహాలు సూచనలు అందించారు. సామాన్యులకు, బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని, పార్కింగ్ ప్రదేశాలను వాహనదారులకు చూపిస్తూ ట్రాఫిక్ పునరుద్ధరించాలని ఆదేశించారు. వాహనదారులు వారు వచ్చే మార్గంలో కేటాయించబడిన పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు నిలుపుకోవాలని పోలీసు వారి సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, సెక్యూరిటీ మేనేజ్మెంట్, బహిరంగ సభ ప్రాంగణంలో సెక్యూరిటీ, హెలిప్యాడ్ వద్ద పరిశీలించారు

# వ్యాపార కేంద్రాలుగా ప్రైవేట్ పాఠశాలలు

- కిరాణా షాప్ మాటున స్మార్ట్ కిడ్జ్ ప్రైవేట్ పాఠశాల పాఠ్యపుస్తకాల విక్రయం
- నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా



మారాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ అన్నారు. పెద్దపల్లిలోని హనుమాన్ నగర్‌లోని స్మార్ట్ కిడ్స్ పాఠశాల ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. పెద్దపల్లిలోని రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక కిరాణా షాపులో స్మార్ట్ కిడ్జ్ ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన పుస్తకాలను నిల్వ ఉంచి, అదే సమీపంలో మరొక షెట్టర్‌లో ట్రినిటీ సిబిఎస్ఇ ప్రైవేట్ పాఠశాలకు చెందిన పుస్తకాలను విద్యార్థులకు అధిక రేట్లకు విక్రయించడం సంబంధిత విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా అనేటువంటి విమర్శలు లేకపోలేదని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా స్వాతి బుక్ హౌస్, శ్రీరామ బుక్ స్టాల్, విద్యార్థి బుక్ హౌస్‌లతోపాటుగా ఇంకా కొన్ని బుక్ స్టాల్స్‌కు మాత్రమే పాఠ్యపుస్తకాల అమ్మకానికి విద్యాశాఖ అధికారులు అనుమతి ఇచ్చామని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏ ఒక్క బుక్ స్టాల్ గానీ, ఏ ప్రైవేటు పాఠశాలలకు గానీ పుస్తకాల అమ్మకానికి అనుమతులు ఇవ్వలేదని పలు పత్రిక ప్రకటనల ద్వారా విద్యా శాఖ అధికారులు తెలియజేసినప్పటికీని వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ కిరాణా షాపు మాటున, షెట్టర్‌ల మాటను అధిక రేట్లకు స్మార్ట్ కిడ్జ్, ట్రినిటీ పాఠశాల యాజమాన్యం పుస్తకాలను విక్రయిస్తుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాలతోపాటుగా పలు ప్రైవేట్ పాఠశాలలు పాఠ్య పుస్తకాలను, నోట్ పుస్తకాలను అమ్ముతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏ ఒక్క పాఠశాలను కూడా తనిఖీలు చేసి సీజ్ చేసినటువంటి దాఖలాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు ఆఫీసు గదులకే పరిమితమై పలు ప్రైవేట్ విద్యా సంస్థలు పుస్తకాల అమ్మకం పేరిట దోచుకుంటున్నప్పటికిని పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఆ రోజుల్లో చదువుకునే పాఠశాలను పళ్ళెత్తు మాటంటే విద్యార్థులను గురువులు కఠినంగా దండిరచేవారని, పుస్తకాన్ని కాలితో తాకితే చేతితో మొక్కే వరకు చదువు రాదని బెదిరించేవారని, అంతటి ఔన్నత్యం ఉన్న పాఠశాల పేరును కాసుల కోసం విద్యార్థుల కాళ్లకు వేసుకునే సాక్సులకు, చెమట తుడుచుకునే కర్చీఫ్‌లకు సైతం పేరును ముద్రించి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు విక్రయిస్తున్నారని అన్నారు. ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించే ఇతర వస్తువులను అధిక రేట్లకు విక్రయిస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలతోపాటు స్మార్ట్ కిడ్జ్, ట్రినిటీ, పల్లవి, యూనివర్సల్ ప్రైవేట్ పాఠశాలలపై సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనియెడల అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## పెద్దపల్లి వార్త

## ఘనంగా శ్రీ మడలేశ్వర స్వామి బోనాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ రజక సంఘం ప్రధాన కార్యదర్శి మామిడి సతీష్, నడిగట్టు పోషం ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిని అనుకొని ఉన్న గోదావరిఖని ఐబీ కాలనీ సమీపంలోని శ్రీ మడలేశ్వర స్వామికి ఆదివారం ఘనంగా బోనాలు సమర్పించారు. గాంధీనగర్, బాపూజీ నగర్, సీఎస్పీ కాలనీ, ఐబీ కాలనీ నుండి రజక కులస్తులు పెద్ద ఎత్తున బోనాలు నెత్తిన ఎత్తుకొని మడలేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ బోనాల పండుగకు ముఖ్య అతిథులుగా రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, గోదావరిఖని రజక సంఘం అధ్యక్షుడు పైడిపల్లి తిరుపతి, 6వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగ్గంపల్లి శ్రీనివాస్, బేబీ శ్రీనివాస్ హాజరై బోనాలు సమర్పించి పూజలు చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మహిళ నాయకురాలు ఇజ్జగిరి కొమురవ్వ, బస్తీ పెద్ద మనుషులు వెదరే కొండయ్య, జనగామ సాయిలు, జాలిగా ఐలయ్య, గూడెం రామచందర్, కాసర్ల రాజేశం, కాసర్ల సంపత్, శంకర్, రామడుగు రాములు, చెలికాని రవి, యూత్ నాయకులు జంగంపల్లి అశోక్ కుమార్, మాచర్ల శ్రీకాంత్, అధిక సంఖ్యలో రజకులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర కార్వేట్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

### పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని రాజరాజేశ్వర కార్పెట్ కులసంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు బోనాల మహోత్సవం శోభాయమానంగా జరిగింది. సంఘానికి చెందిన మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సంఘం ప్రతినిధులు స్థానిక పోచమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ... విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున ప్రతి సంవత్సరం బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ద్వారా ప్రజల వ్యాపారాలు, కుటుంబ జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోగోజి ఆంజనేయులు, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సనుగుల సత్యం చారి, మండల అధ్యక్షులు చందన రవీందర్ చారి, నాయకులు దర్శనాల శంకరయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, దర్శనాల రాములు, వేములవాడ దుర్గయ్య, సంకోది రామలింగం, వేములవాడ వీరాచారి, దర్శనాల రాజు, సనుగుల నాగభూషణం, రమేష్, రావి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జిలు

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో హైకోర్టు జడ్జి లు ఆదివారం ఓదెల మల్లన్న ను దర్శించుకున్నారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి !! పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి జస్టిస్ కె లక్ష్మణ్, హైకోర్టు జడ్జిలు ఎన్.వి శ్రావణ్ కుమార్, ఈ.వి వేణుగోపాల్, జె శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ఆదివారం ఓదెలలో కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ముగించుకొని తదనంతరం ఓదెల మల్లన్న ఆలయానికి చేరుకున్నారు. వారికి ఆలయ లాంఛనాలతో కార్యనిర్వాహణాధికారి బొట్క సదయ్య అలాగే ఆలయ ప్రధాన అర్చక బృందం కలిసి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు ప్రధాన అర్చక బృందం వేదమంత్రోచ్ఛారణలతో స్వామి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఈవో న్యాయమూర్తులను సన్మానించి వారికి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

## బదిలీపై వెళ్తున్న డిప్యూటీ మేనేజర్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటి ఫైనాన్స్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీహర్ష ఆర్జీ 3 ఏరియాకు బదిలీ అయిన సందర్భంగా జీఎం కార్యాలయంలో ఎఐటియుసి కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ క్రాంతి కుమార్, ఎఐటియుసి ఆర్జీ 1 జీఎం ఆఫీస్ కార్యదర్శి ఇజ్జగిరి రాజు, డిపార్ట్మెంట్ నాయకులు బి.పద్మ, జి.సుజిత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్‌లు ఎం.మదన్, వెంకటేశ్ తదితరులున్నారు.

## హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్టు క్లాసు కోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన తెలంగాణ హైకోర్టు అడ్మినిస్ట్రేటీవ్ జడ్జిలను జస్టిస్ కే.లక్ష్మణ్‌ను రామగుండం సిపి అంబర్ కిషోర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేశారు.



చొప్పదండి వార్త

# పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా ప్రజలకు ప్రజా ప్రభుత్వము అండ

చొప్పదండి ప్రభాతవార్త,

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా ప్రజలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా జెండా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగించడం ఖాయమని అన్నారు పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివ రించాలని కోరారు.కార్యక్రమంలో కోనేరుపల్లెలో గ్రామ ఇంచార్జి ముద్దం తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు కాసు వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయ కత్వం లో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి నాయకత్వంలో మండలాన్ని అన్నిరకాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ



బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం సాంబయ్యపల్లె గ్రామంలో ఎమ్మెల్యే గారి నిధులతో చేపడుతున్న 10 లక్షల సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, అనుమల్ల సత్యం, పెద్ది రాజేందర్, బొడిగె తిరుపతి, కట్టెకోల లక్ష్మణ్, చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, పెరుక శ్రీనివాస్, కాల్వ అనిల్, ఉదారం వేణు, గజ్జెల అశోక్, లింగంపల్లి మల్లయ్య, కొత్తపల్లి కరుణాకర్, ఆవుల కనుకయ్య, జాడి రాజు , గొల్లె సంపత్, బండారి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

## బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 13:**42!! బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ ఇంటలెక్చువల్స్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఫోరం రాష్ట్ర చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42!! రిజర్వేషన్లకై కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, న్యాయపరమైన చిక్కులు ఎదురవ్వకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలే కాకుండా విద్య, ఉద్యోగాలలో కూడా బీసీలకు 42!! రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలన్నారు. గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా రిజర్వేషన్ లు నిలబడవని, వెంటనే కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి రిజర్వేషన్ల అంశాన్ని చట్టబద్దం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలను ఆకర్షించేందుకు తాత్కాలికంగా తీసుకువచ్చే ఈ విధమైన



ఆర్డినెన్సులు కోర్టులో నిలవవని, బీసీ సంక్షేమం, రిజర్వేషన్లు పరిరక్షి ంచాలంటే 9 వ షెడ్యూల్ మాత్రమే శరణ్యమని అన్నారు. అలాగే బీసీ ల కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిని బీసీ సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసిఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్లు కాశయ్య గౌడ్, దొమ్మాటి అంజయ్య ప్రజాపతి, చామల చంద్రశేఖర్, ఆమంచి అంజయ్య, కంచనపల్లి షణ్ముఖాచారి, సిరసవాడ చంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డి39 కాల్వ ద్వారా ఉదయ సముద్రం రిజర్వాయర్ నుండి సాగు నీటి విడుదల

## ఇరిగేషన్ ఏఈ అలీం, వర్క్ ఇన్స్పెక్టర్ మంజుల వెల్లడి



**నల్గొండ రూరల్ మండలం జూలై 13, ప్రభాతవార్త:** నల్గొండ, తిప్పర్తి మండలాల్లో వరి, ఇతరత్రా పంటల సాగుకు ఉదయ సముద్రం రిజర్వాయర్ దీ39 కాలువ ద్వార ఇరిగేషన్ ఏఈ హాలీం, వర్క్ ఇన్స్పెక్టర్ మంజుల ఆదివారం స్థానిక రైతులతో కలిసి సాగునీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డి39 కాల్వ కింద వ్యవసాయ సాగు చేస్తున్న రైతులు అభ్యర్థన మేరకు రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు వరి, ఇతరత్రా పంటల సాగుకు ఆలస్యం అవ్వడంతో మంత్రి ఆదేశాల మేరకు సాగు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఖాజీ రామారం మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్ బాబా మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు, రైతు రాజ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందనపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ది గోవర్ధన్, తిప్పర్తి మండల కాంగ్రెస్ నాయకులు పాశం జనార్దన్ రెడ్డి, రైతులు దూదిమెట్ల ఆంజనేయులు, సుంకరి ఎల్లయ్య, చింత లింగయ్య, దండంపల్లి సైదులు, కొప్పుల నరసింహ, గోలి కృష్ణ, బొడ్డుపల్లి రాజేష్, చింత రవి, కస్పరాజు రవి, వలిశెట్టి శ్రీను, పలు గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే రేవంత్ సంకల్పం చారిత్రాత్మకం

*హాలియా, ప్రభాతవార్త, జూలై 13:*

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే రేవంత్ సంకల్పం చారిత్రాత్మకం మని టేక్ ఎ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన నివాసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లకి స్థానిక సంస్థ ఎన్నికల లో 42 శాతం అమలుకు తెలంగాణ పంచాయతీ చట్టం 2018 సెక్షన్ 243దీ (6) ఆర్డినేన్స్ ద్వారా సవరణ చేసిరిజర్వేషన్స్ అమలు చేయాలని కసరత్తు చేయడం అభినందించదగ్గ విషయమని రిజర్వేషన్స్ అమలులో



కోర్టులో ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఎదురైతే ఎదుర్కొనాడానికి అన్ని పార్టీలు సహకరించి బీసీ ల అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ నెల 21 నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్స్ బిల్లును ఆమోదించి తీరిశి ప్రభుత్వం బీసీల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అదే విధంగా బీసీ ల 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని శ్రీ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం లో పొందుపరిచిన అంశం జనాభా ధమాషాల రిజర్వేషన్స్ అమలుకు తెలంగాణ లో బీసీ జనాభా 56 శాతం పై చిలుకు కావున కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డిమాండ్ న్యాయపరమైనది అని తెలియజేశారు.

# ఘనంగా గోరింటాకు పండగ మహోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త,



ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు పండగ మహోత్సవాన్ని మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా వారు ఆటపాటలతో ఉత్సవాలను నిర్వహించుకొని పలువురికి సన్మానాలు చేశారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృంద నాయకురాలు దండే రమాదేవి ని ఘనంగా సన్మానించారు.కరీంనగర్ పట్టణంలోని మహిళలు ఆషాడ మాసం ను పురస్కరించుకొని గోరింటాకు పండుగ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భీమనాతిని శారదా తెలుగు వెలుగు సాహితీ వేదిక కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు చేనేత రాష్ట్ర మహిళ విభాగం కోశాధికారి హేమలత ఫౌండేషన్ అధ్యక్షురాలు న్యాయవాది హేమలత రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శాంతిగోరింటాకు పండగ మహోత్సవం గురించి చాలా అద్భుతంగా వివరించారు మహిళలందరూ కలిసికట్టుగా ఉండి ఈ పండగను ఎంతో వైభవోపేతంగా జరుపుకోవడం జరిగినదిఈ సందర్భంగా చొప్పదండి నుండి శ్రీ జ్ఞాన సరస్వతి సేవాదళ్ నిర్వాహకురాలు దండే రమాదేవి తోపాటు అందరిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరూ ఆటపాటలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు

# చిత్ర పరిశ్రమకు తీరని లోటు కోట మృతి

## సినీ పాటల రచయిత తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్

**చొప్పదండి ప్రభాతవార్త,** చిత్ర పరిశ్రమలు ఎన్నో పాత్రను పోషించి ప్రత్యేకత చాటించుకున్న కోట శ్రీనివాసరావు మృతి చిత్ర పరిశ్రమకు తీరని లోటు అని శని పాటల రచయిత పుస్తక రచయిత తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ అన్నారు ఈమేరకు కోట శ్రీనివాసరావు మరణ వార్త తెలవడంతో ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు ఎన్నో సంవత్సరాలుగా చిత్ర పరిశ్రమలో ఏ పాత్ర పోషించిన ఆ పాత్రలో జీవించేవారని నటించేవారు కాదని అన్నారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నల్లగొండ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 13 :** భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించి మొట్ట మొదటిసారిగా సోమవారం సొంత ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్ర రావు గారు నల్లగొండ జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారని బిజెపి వన్ టౌన్ అధ్యక్షులు గడ్డం మహేష్ కోరారు. బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం తెలుపుతూ వారిని గౌరవ ప్రదంగా స్వాగతించేటందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని అనంతరం చిన్న వెంక రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం లో పాల్గొనున్నారన్నారు. వారి సమక్షంలో బిజెపిలోకి పెద్ద ఎత్తున బిజెపిలో చేరికలు జరగబోతున్నాయనీ, బిజెపి, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వేములవాడ వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో
# బీసీ వర్గాలకు న్యాయం

ప్రభాతవార్త కొనరావుపేట:



కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో బీసీ వర్గాలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి సంతోషం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీసీల కొరకు తన తన వంతు కృషి చేయడం వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు న్యాయం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏఎంసి వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ చెందిన గిరి గోపాల్ చేపూరి గంగాధర్ , బుర్ర రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంగలి వెంకన్న లింబయ్య, వాళ్య నాయక్ సాసాల మల్లారెడ్డి నాగరాజు సింగం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 19న మంథనిలో బాబా తాజుద్దీన్ ఉరుసు గంధం మహోత్సవము

మంథని ప్రభాతవార్త:



సయ్యద్ మహమ్మద్ బాబా తాజుద్దీన్ రహమతుల్లా అలే నాగ్ పూర్ 103వ ఉరుసు గంధం మహోత్సవము మంథని పట్టణంలో ఈనెల 19న శనివారం నిర్వహిస్తున్నట్లు బాబా తాజుద్దీన్ సేవా సమితి ఫౌండర్ ఎస్ఎం అజార్ అలీ ఖాద్రి బాబా, ప్రెసిడెంట్ బుద్దర్తి శ్రీనివాస్ కమిటీ సభ్యులు తెలిపారు. గంధం చాదర్ ఫాతిహా ఉదయం 10 గంటలకు గౌస్పుక్ చిల్లా షెరీఫ్ (పిరిల్ల జెండ) లైనగడ్డ లో ప్రారంభం అవుతుందన్నారు. ఆదివారం మంథని పట్టణంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నము 1:30 నౌలకు గాంధీచౌక్ లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని, గంధం ఊరేగింపు సాయంత్రం 6 గంటలకు లకు గాంధీచౌక్ నుండి ఊరేగింపు తో మంథని బస్సు డిపో వరకు ప్రయాణం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హజ్రత్ సోఫీ ఎస్ ఎమ్ ఇబ్రహీం హుస్సేని ఉర్ఫ్ అస్రర్ ఉల్ల శత్తారిఉల్ ఖాద్రి మంచిర్యాల, హఫీజ్ ఖారి హజ్రత్ మోలానా అల్లాం సహబ్ ఖతీబ్ ఇమామ్ జమ మసీదు మంథని లు పాల్గొంటున్నారన్నారు. ఈ గంధం కార్యక్రమము లో భక్తులందరూ పాల్గొని బాబా తాజుద్దీన్ దీవేనలు, ఆశీస్సులు అందుకోవాలని బాబా తాజుద్దీన్ సేవా సమితి ఫౌండర్ ఎస్ఎం అజార్ అలీ ఖాద్రి బాబా, ప్రెసిడెంట్ బుద్దర్తి శ్రీనివాస్ కమిటీ సభ్యులు కోరారు.

## ఈ నెల 16న హుండీ లెక్కింపు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈ నెల 16న జరుగుతుందని ఈఓ రాధాబాయి తెలిపారు. ఉదయం 8గంటలకు ఈ హుండీ లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. హుండీ లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## 108లో మహిళ ప్రసవం

భూపాలపల్లి, జూలై13, ప్రభాతవార్త

పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108లో తరలిస్తున్న క్రమంలో నొప్పులు అధికం కావటంతో సిబ్బంది నార్మల్ డెలివరీ చేసి తల్లి బిడ్డను కాపాడటం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మల్హర్ మండలం నాచారం గ్రామానికి చెందిన కేతవేణి కేతక్క పురిటి నొప్పులు రావటంతో 108కి సమాచారం ఇచ్చారు. నాచారం నుండి భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో పురిటి నొప్పులు అధికం కావటంతో మార్గ మధ్యంలో అంబులెన్స్‌లోని టెక్నీషియన్ గమనించి కొంపల్లి తండా సమీపంలో రోడ్డు పక్కన ఆపి నార్మల్ డెలివరీ చేశారు.

## విద్యార్థులకు క్రికెట్ కిట్ అందజేత


ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కొలనూరు గ్రామంలో విద్యార్థులు కలిసి క్రికెట్ కిట్ కావాలని అడగడంతో స్పందించిన కేంద్ర మంత్రి క్రికెట్ కిట్టు ను బిజెపి మండల అధ్యక్షుడు మిరియా ల కార్ బాలాజీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థి దశలో కష్టపడినప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా శంకర్ తిరుపతి మాజీ ఎంపిటిసి ప్రవీణ్ శేఖర్ దేవయ్య తదితరులు ఉన్నారు.

## శివంగల పెళ్లి అడవుల్లో సీతాఫలాల
# విత్తనాలను వెదజల్లిన ప్రకృతి ప్రకాష్

ప్రభాతవార్త కొనరావుపేట:



వన జీవి రామయ్య వారసుడు ప్రకృతి ప్రేమికుడు దుబ్బల ప్రకాష్ శివంగలపల్లి అడవుల్లో సీతాఫలాల విత్తనాలను ఆదివారం వెదజల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం కాలంగా సేకరించిన 48 కిలోల సీతాఫల విత్తనాలను ఆయన మండలంలోని అటవీ ప్రాంతాల్లో వెదజల్లుతున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం పలు రకాల విత్తనాలను సేకరించి వాటిని తన కూతురు బెస్సి తోపాటు ప్రకాష్ విత్తన బంతులుగా తయారుచేసి డ్రోన్ల ద్వారా పలు మండలాలలోని అటవీ ప్రాంతంలో వేసినట్లు తెలిపారు గత 23 సంవత్సరాలుగా ప్రకృతిని అడవులను కాపాడేందుకు విత్తనాలను సేకరించి అటవీ ప్రాంతంలో పలువురు సహాయంతో వేస్తున్నట్లు తెలిపారు అటవీ సంపద ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని అదే మన మనుగడకు జీవనాధారం అని సూచించారు.

## తదియ పర్వదినం పురస్కరించుకొని
# ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

ఆషాడ మాసం, కృష్ణ పక్షం, తదియ పర్వదినం ఆదివారం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం - సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో పాల్గొన్న వారు. ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజాసాగర్ శ్రీధర్, పెద్ది శ్రీనివాస్, రాజేష్, సత్యనారయణ, శ్రీనివాస్, సంతోష్, ప్రవీణ్, రమేష్, అర్చకులు చిలకముక్కు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

చందుర్తి జూలై 13 ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ అనుబంధ గ్రామం గుడిపేటకు చెందిన వరికల బాపురావు అనారోగ్యంతో బాధపడుతుండగా బాధిత కుటుంబాన్ని ఆదివారం చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ పరామర్శించారు, అలాగే వరికల సతీష్ అనారోగ్యంతో ఉండగా ఆయనను కూడా పరామర్శించారు. జెడ్పిటిసి వెంట మాజీ ఎంపిటిసి మ్యాకల గణేష్, మాజీ ఉప సర్పంచ్ గంట మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమర బండ సాయి ఉన్నారు.

## ఎన్గల్‌లో తాగునీటి కష్టాలు

### పట్టించుకోని గ్రామపంచాయతీ

చందుర్తి జూలై 13 ప్రభాతవార్త:




చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా నెలకొంది, గ్రామంలో పూసర్ల గడ్డ కాలనీలో రక్షి త మంచినీటి బావి మోటార్ పది రోజుల క్రితం చెడిపోవడంతో తాగునీటి ఎద్దడి తీవ్రంగా నెల కొంది. రక్షిత మంచినీటి బావి మోటర్కు మరమ్మత్తులు చేపట్ట కపోవడంతో కాలనీ ప్రజలు తాగునీటి కోసం తంటాలు పడు తున్నారు. కాలనీలో ఉన్న చేతి పంపుల వద్ద నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రక్షి త మంచినీటి బావి మోటారుకు మరమ్మత్తులు చేపట్టి తాగునీటి ఇబ్బందులు తొలగించాలన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో
# శ్రవణ నక్షత్ర వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రోజున శ్రవణ నక్షత్రం పురస్కరించుకొని వేడుకలు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్వామివారి పల్లకి సేవ, గోపూజ, హారతి అనంతరం అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్‌ఏ సిల్క్ పట్టుపరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్డుకు గల ఆర్‌ఏ సిల్క్ పరిశ్రమలో పట్టుపురుగుల నుండి వచ్చిన వ్యర్థ పదార్థాలను హైదరాబాద్ రోడ్డుకు గల ఖాళీస్థలంలో పారబోయడం వలన అట్టి వ్యర్థ పదార్థాలనుండి వెదజల్లే దుర్గంధం చుట్టుపక్కల ఉన్న పెట్రోల్‌పంపు అల్యూమినియం పరిశ్రమ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనుల కార్మికులకు ఆ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు గత రెండు రోజులుగా దుర్గంధం వెదజల్లుతూ ఊపిరాడక అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆరోపిస్తూ ఆర్య సిల్క్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున హైదరాబాదు రోడ్డుకు గల అర్‌ఏ సిల్క్ పట్టు పరిశ్రమ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పట్టుపురుగుల నుండి వచ్చిన వ్యర్థ పదార్థాలను ఖాలీస్థలంలో వేయడంతో అట్టి వ్యర్థ పదార్థాలను పారబోసిన ప్రాంతాన్ని సిఐటియు జిల్లా బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ ఆర్‌ఏ సిల్క్ పట్టు పరిశ్రమ నుండి వచ్చే వ్యర్థ పదార్థాలను దూర ప్రాంతానికి తరలించాల్సి న ఉండగా అలా చేయకుండా హైదరాబాద్ రోడ్డు నేషనల్ హైవే పక్కనే కాళీ స్థలంలో వేయడంతో ప్రాంతంలో ఉన్నటువంటి పెట్రోల్‌పంపు అల్యూమినియం షాపులతోపాటు ప్రధాన రహదారి నుండి వెళ్లే ప్రయాణికులకు దుర్గంధం విడుదలతో ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. ఈ విషయాన్ని ఆర్‌ఏ సిల్క్ పట్టు పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లినా యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. గత మూడు రోజులుగా దుర్గంధంతో చేపలలో పనిచేస్తున్న కార్మికులకు పెట్రోల్‌పంపు కార్మికులకు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పనులు చేస్తున్న వరుస కార్మికులకు అనారోగ్యమై ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా వెంటనే దుర్గంధం రాకుండా పట్టు పరిశ్రమ యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకొని దుర్గందాన్ని నివారించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి అన్న బోయిన రాజు, జిల్లా కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్, నాయకులు గంగరబోయిన మల్లేష్, రాజ్, ఉదయ్, నరసింహా, అనిల్, ఇమ్రాన్, కిరణ్, మధు, ప్రదీప్, రాజు, సందీప్, రాము, భాస్కర్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షంకోసం పూజలు.. బతుకమ్మ ఆటలు.. జలాభిషేకాలు





బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త : వరుణ దేవుడు కరుణ చూపి వానలు సకాలంలో పడేలా దీవించాలని వేడుకుంటూ ఆదివారం గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవుళ్లకు జలాభిషేకం చేసి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. సీజన్ దాటిపోతున్నా వాన దేవుడు కరుణించి వానలు కురిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కులాలకు చెందిన మహిళలు బిందెలను పూజించి నీళ్ల తీసుకుని వెల్లి గ్రామదుర్గమ్మ, పెద్దమ్మ, మాతమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల్లో మొక్కులు చెల్లించారు. సీజన్ దాటిపోతున్నా వానదేవుడు కరుణించి వానలు కురిపించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అన్ని కులాలకు చెందిన మహిళలు బిందెలను పూజించి నీళ్ల తీసుకుని వెల్లి గ్రామ దుర్గమ్మ, పెద్దమ్మ, మాతమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల్లో జలాభిషేకం చేశారు. అనంతరం పాఠశాలలో మహిళలంతా కూడి బతుకమ్మ ఆటలు ఆడారు. వానలు పడాలని పాటలు పాడారు. గ్రామంలోని చిన్నారులు కప్పతల్లి ఆడుకుంటూ ఇంటింటికి తిరిగి కప్పతల్లికి నీళ్ల పోయించుకున్నారు. గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు మసూద్ కప్పతల్లికి నీళ్లపోసి వానదేవుడు మా గ్రామంపై కరుణ చూపాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామంలోని ఆయా పార్టీలకు చెందిన నాయకుల కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# బొమ్మకూర్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి



రఘునాథపల్లి, జూలై 13 ప్రభాతవార్త : బొమ్మకూరు రిజర్వాయర్ నుండి తక్షణమే నీరువిడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు కావటి ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో రైతుసమస్యల మీద బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కావటి ముత్యాలు మాట్లాడుతూ రెండునెలల కాలంపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, నారు మడులు కూడా పారే పరిస్థితి లేదని, మొక్కదశలో ఉన్న పత్తిచేనులు ఎండిపోతున్నాయని, తక్షణమే బొమ్మకూర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి రఘునాథపల్లి మండలంలోని అన్నిగ్రామాల చెరువులు నింపి రైతులకు సాగునీరు అందించాలని, అదేవిధంగా గతంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆ నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని, మండలంలో అసంపూర్తిగా ఉన్న కాల్వల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి అన్నదాతలను ఆదుకోవాని రైతులు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్పగూరి ప్రభాకర్, విజయభాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుమల ప్రసాద్, దామోదర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, తుమ్మలపల్లి సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు వసంత్, కిసాన్ మోర్చా మండలఅధ్యక్షులు మహేష్, యువమోర్చ జిల్లా కార్యదర్శి బొల్లా అఖిల్, బూత్ అధ్యక్షులు. రవికుమార్, రాఘవేందర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా..

బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మండల సర్పంచులఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సుంకె నగేష్ మృతదేహానికి బచ్చన్నపేట మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒక కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మండల ఉపాధ్యక్షుడు ఎండి.జావేద్, కోనేటి స్వామి, షబ్బీర్, ముసిని రాజు, జలంధర్, ఇంద్రారెడ్డి, నాగరాజు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపల్లి కాలనీలో నీటి సమస్యతీర్చిన విష్ణువర్ధన్‌గౌడ్



చిల్పూర్, జూలై 13 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలోని శ్రీరామ్‌పల్లి కాలనీలో ఉన్న నీటిసమస్యను జనగామ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) చైర్మన్ హైదరాబాద్‌లో ఉండగా పొగాకుల విష్ణువర్ధన్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి, తన సొంతగ్రామంలో నీటిసమస్య ఉందని తెలిసి 24గంటల లోపే వారి కుటుంబ సభ్యులతో కలిసి తన స్వంతఖర్చుతో కాలనీలో నూతనబోరు వేయించి కాలనీలో నీటిసమస్యనూ తీర్చారు. ఈసందర్భంగా పోలబోయిన నరేష్, బైరి సత్యనారాయణ, మోతే మహేష్, కరుణాకర్ రెడ్డి, రొడ్డా సాంబయ్య, పిట్టల సంపత్, పోలబోయిన వెంకటరాజం, పిట్టల రాకేష్, మోతె ఉపేందర్, ఉడుత వేణు, కాలనీవాసులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన రాధారెడ్డి



బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా బీఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు, పిఏసిఎస్ వైస్ చైర్‌పర్సన్ మద్దికుంట రాధారెడ్డి పరామర్శిం చారు. ఈ సందర్భంగా రాధారెడ్డితోపాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

మంథని ప్రభాతవార్త:




ఆర్థిక ఇబ్బందులతో తాము తమ భూములను అమ్ముకోవడం జరిగిందని దానిలోకి పోతారం గ్రామానికి చెందిన జాగిరి సదానందం అను లాగి అతనిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని రైతులు ఆర్ల సదానందం, బడికల లింగయ్యలు పేర్కొన్నారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా 147 సర్వేనెంబర్ లో గల మూడెకరాల భూమిని అనుభవిస్తూ వస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ధరణి వచ్చిన తర్వాత తమ భూముల సర్వేనెంబర్ ఎగిరిపోయి తమకు పట్టాలేకుండా అయిందని వారు తెలిపారు. తమ భూములను పట్టా చెయ్యాలని అధికారుల చుట్టూ గత పది సంవత్సరాలుగా తిరుగుతున్న ఇప్పటివరకు దానిపై అధికారులు పట్టాలు కూడా ఇవ్వలేదన్నారు. మంథని ఎమ్మార్వో కు తాము మరోసారి దరఖాస్తు చేసుకున్నామని 147 సర్వే నెంబర్లు 19 ఎకరాల భూమి ఉందని ప్రస్తుతం ఆన్లైన్లో మాత్రం తొమ్మిది ఎకరాల భూమి మాత్రమే చూపిస్తుందని దీనిపై పూర్తి సర్వే చేసి తమకు పట్టాలు ఇవ్వాలని మేము కోరడం జరిగిందన్నారు దీనిపైన పరిశీలన చేయడానికి తాసిల్దార్ భూమి కాడికి రావడం జరిగిందని అందులో ఎలాంటి దురుద్దేశాలు గాని ఇంకెలాంటివి కానీ లేవన్నారు. జాగిరి సదానందం తమకు పట్ట చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నాడే తప్ప ఆయనకు భూమితో ఎలాంటి సంబంధాలు లేవని వారు తెలిపారు. అసలు జాగిరి సదానముకు ఈ భూమికి ఏమీ సంబంధం లేదని అందులో ఆయనను కావాలనే భధనం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. తమకు పట్టాలు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేసేందుకే కారంగుల సురేష్, బడికల సతీష్ లు ఇలాంటి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు. తమ భూమిని బడికెల లింగయ్యకు అమ్ముతున్నానని తాను సదానందముకు అమ్మడం లేదని ఆర్ల సదానందం తెలిపారు. దీనిపై లేనిపోని ఆరోపణలు చేసి జాగిరి సదానందము పై మంథని తాసిల్దార్ పై సత్య ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు మరోసారి ఇలాంటివి ఆరోపణలు చేయకూడదని వారికి హితవు పలికారు.

## రాజరాజేశ్వర కార్పెట్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

### -పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని రాజరాజేశ్వర కార్పెట్ కులసంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు బోనాల మహోత్సవం శోభాయమానంగా జరిగింది. సంఘానికి చెందిన మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సంఘం ప్రతినిధులు స్థానిక పోచమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ... విశ్వబ్రాహ్మణ సంఘం తరపున ప్రతి సంవత్సరం బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ద్వారా ప్రజల వ్యాపారాలు, కుటుంబ జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోగోజి ఆంజనేయులు, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ససుగుల సత్యం చారి, మండల అధ్యక్షులు చందన రవీందర్ చారి, నాయకులు దర్శనాల శంకరయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, దర్శనాల రాములు, వేములవాడ దుర్గయ్య, సంకోది రామలింగం, వేములవాడ వీరాచారి, దర్శనాల రాజు, ససుగుల నాగభూషణం, రమేష్, రావి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయం

ధర్మపురి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభివృద్ధి కోసం కృషి చేస్తూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం అభినందనీయమని ఇది సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ సామాజిక వర్గాన్ని చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన దేశానికే ఆదర్శమని అన్నారు. ఈ నెల 17 న స్థానిక ఎస్ హెచ్ గార్డెన్ లో సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి సమావేశానికి ధర్మపురి నియోజకవర్గంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు గౌడ్, భీమా సంతోష్, సుభాష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, సత్యనారాయణ, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరి పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మల్లాపూర్, ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో ఆదివారం మెట్పల్లి పట్టణానికి చెందిన సిరి పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 90 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ చిలుక చైతన్యను వివిధ పార్టీల నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, పద్మశాలి మండల అధ్యక్షుడు దశరథ్, నాయకులు పుండ్ర శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వంశీ

నర్సంపేట, జులై 13, ప్రవభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన వంబి వంశీకృష్ణ ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణను పట్టణ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మాధవరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని పార్టీ నిబంధనలకు కట్టుబడి ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పార్టీ ఎదుగుదలకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

# ధర్మపురి వార్త

## పద్మశాలి, వైశ్య సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మకు బోనం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆషాఢ మాసం సందర్భంగా మండల కేంద్రం లో పద్మశాలి, వైశ్య సంఘాల ఆధ్వర్యం లో వేరువేరుగా పోచమ్మకు బోనం తీసి మొక్కులు చెల్లించుకున్నారు. పద్మశాలి సంఘ భవనం వద్ద నుండి సంఘ సభ్యులు, మహిళలు, యువతీయువకులు మహిళలు బోనం నెత్తిన పెట్టకుని డప్పు చప్పుళ్ళ మధ్య గ్రామం లోని వీధులగుండా పోచమ్మ ఆలయానికి తరలివెళ్ళి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి గొర్రె పిల్లను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అందరిని చల్లంగా చూడాలని సంఘ సభ్యులు, మహిళలు కోరుకున్నారు. ఆర్యవైశ్య సంఘ సభ్యులు పోచమ్మకు బోనం తీసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ లో వైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక వన భోజనం చేశారు. అనంతరం మహిళలు, యువతీ యువకులు అంత్యాక్షరి ఆటపాటలతో ఆనందంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమాలలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు చౌటపెల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శి అందె లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్, గౌరవ అధ్యక్షులు గాజెంగి సత్తయ్య, సలహాదారు గుడూరి రాజన్న, సంఘ సభ్యులు, మహిళలు, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ కార్యవర్గ సభ్యులు, మహిళలు, యువతీయువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

ఎండపల్లి, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి తిరిగి వెళ్లి ప్రజలకు వివరించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటడం ఖాయమని బారాస మండల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని శానబండ గోడిసెల పేట గ్రామాలలో పార్టీ నాయకులు కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే బీఆర్ఎస్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మాటలు తప్పా పనులు చేయడం లేదని విమర్శించారు. కార్యకర్తలు సైతం పార్టీ బలోపేతానికి మరింత పనిచేయాలన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జగన్, ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, రాజారాం పల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం, శానబండ గ్రామ శాఖ అధ్యక్షులు గాదం భాస్కర్, మాజీ కోఆప్షన్ సభ్యులు రియాజ్ తెలంగాణ ఉద్యమకారుడు పడిదెం వెంకటేష్, మెరుగు జానీ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ పాలనలో తిరోగమనంలో తెలంగాణ రాష్ట్రం

◆సాగునీళ్లు ఇవ్వకుండా గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

◆మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగి సుభిక్షంగా ఉంటే అజ్ఞాని రేవంత్ పాలనలో తెలంగాణ రాష్ట్రం తిరోగమనంలో వెళ్తుందని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌తో కలిసి మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సాగునీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అన్నదాతలను గోస పెడుతుందని, ప్రస్తుతం రైతాంగానికి సాగు నీరు అందించేందుకు కాళేశ్వరం జోన్ పరిధిలో ఉన్న ప్రాజెక్టులు సిద్దంగా ఉన్నాయని, రైతాంగానికి నీళ్లవ్వడం చేతకాకపోతే కెసిఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు అప్పగిస్తే మూడు రోజుల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. రేవంత్ మూర్ఖపు పాలనలో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని కెసిఆర్ సుభిక్షంగా మార్చితే ఇప్పుడున్న సిఎం రేవంత్ రెడ్డి అప్పుల పాలు చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ సర్కారు రైతాంగానికి కావాలనే నీళ్లు అందించడం లేదన్నారు. లక్షలాది ఎకరాలకు కావాల్సిన సాగునీరు సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు, కంపు మాటలతో కాలం వెళ్లదీస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, నీళ్ల మంత్రి అజ్ఞానంగా వ్యవహరిస్తున్నారని, కెసిఆర్ పాలనలో సుభిక్షంగా ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని రేవంత్ రెడ్డి అప్పుల పాలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు జోన్ పరిధిలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, కన్నెపల్లి బ్యారేజీలకు ఎలాంటి ఇబ్బందులు లేవని లక్షలాది ఎకరాలకు నీళ్లందించేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు. అజ్ఞాని ముఖ్యమంత్రి రేవంత్ నీళ్ల మంత్రికి సాధారణ వర్షపాతం లేన్నప్పుడు బ్యారేజీలోని నీటి నిల్వలు వాడుకోవాలన్నా సోయలేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు కౌశిక హరి, నడిపెల్లి మురళీధర్ రావు, పిటి.స్వామి, పెంట రాజేష్, బొడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, చిలకలపల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, నూతి తిరుపతి, ఇంజపూరి నవీన్, జిట్టవేన ప్రశాంత్, ఇరుగురాళ్ల శ్రావణ్, బుర్ర వెంకటేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# జీవన జ్యోతి గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

◆రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలకు వడ్డి లేని రుణాలు

◆ఇందిర మహిళ శక్తి సంబరాలలో పోచమ్మ బోనాలు

వీర్నపల్లి ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాం ముఖ్యమంత్రి



ఏనుములరేవంత్ రెడ్డి సారద్యంలో రాష్ట్రంలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా కోటి మంది మహిళాలను కోటి శ్వరులను చేయాలన్న ప్రభుత్వా నిర్ణయనికి అనుగుణంగా తమ జీవనజ్యోతి గ్రామమైఖ్య సంఘనికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం వడ్డి లేని రుణాలను మంజూరు చేసిన సందర్బంగా ఆదివారం రోజు జీవన జ్యోతి గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు తీయడం జరిగింది ఈ సందర్బంగా గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు నీలం కవిత, వి ఓ అధ్యక్షురాలు దేశారాజు పద్మ మాట్లాడుతూ తమ గ్రామైఖ్య సంఘానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వాం మహిళలకు ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి మహిళల సంఘాలకు చేయూత



నిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో విస్తరమైన వర్షాలు కురిసి సంవృద్దిగా పడి పంటలు పండాలని పశుసంపద అభివృద్ధి చెంది వీర్నపల్లి గ్రామంలో ప్రజలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామదేవతలను కోరుకుంటూ పోచమ్మ తల్లికి బోనాలు తీయడం జరిగిందని అన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు వెలుగు సతీష్, పసుల గంగరాజు, గొల్లపెల్లి రాజాం, మల్లారం దేవయ్య, కుమ్మరి నారాయణ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

◆పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని తెనుగువాడలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బోనాల మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ బోనాల వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బూతగడ్డల సంపత్, కొలిపాక నరసయ్య , గుజ్జుల కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఓదెలలో కోర్టును ప్రారంభించిన హైకోర్టు జడ్జి

– ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయ వ్యవస్థ

–పెండింగ్ కేసులు పరిష్కారానికి అందరూ సహకరించాలి

-జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్

ఓదెల ప్రభాతవార్త:





న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ అన్నారుఆదివారం ఓదెల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హై కోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్, హై కోర్టు జడ్జిలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్ , జే. శ్రీనివాస్ రావు లతో కలిసి విచ్చేశారు రాష్ట్ర హైకోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.తిరుపతి రెడ్డిలు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు అనంతరం రాష్ట్ర హై కోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పడటం చారిత్రాత్మిక అంశమని, దీని వల్ల ప్రజల సమీపంలో న్యాయం అందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మోలిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని , న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు న్యాయ వ్యవస్థలో రూల్ ఆఫ్ లా అందరికీ సమానంగా అమలు కావాలని, సమాజంలోని ప్రతి పౌరునికి, వెనుకబడిన వర్గాల ప్రజలకు సమాంతరంగా న్యాయ సేవలు తప్పనిసరిగా అందాలని తెలిపారు న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని, కోర్టులో న్యాయవాదులు, జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాలు మేరకు మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని తయారు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రానికి హై కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రంలో శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం మొట్టమొదటి మొట్ట మొదటిది కాగా ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం రెండోవదని అన్నారు ఈ ప్రాంతంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఎంతో పెద్దదని వారన్నారు అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు హైకోర్టు జడ్జి లను సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, జిల్లాలోని అందరు బార్ అసోసియేషన్ సభ్యులు, డిసిపి కరుణాకర్, ఏసిపి గజ్జి కృష్ణ, ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ ధీరజ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయ వాదులు, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కారును ఢీకొన్న బైక్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల ఎక్స్ రోడ్ వద్ద చెప్యాల నుండి జగిత్యాల వైపు హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ మీద వెళ్తున్న ఊట్కూరి అభిజిత్ అనే వ్యక్తి ఎదురుగా వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తిని వెంటనే 108 అంబులెన్స్ లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కొడిమ్యాల ఎస్సై సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.